


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :253 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 22 - మార్చి - 2026

## తెలుగు రాష్ట్రాల్లో కొండెక్కిన కోడి ధర..



ఒక్క రోజులోనే భారీగా ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు.

విజయవాడలో స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 380 నుండి రూ. 400 వరకు పలుకుతోంది.

హైదరాబాద్ లో కిలో చికెన్ రూ. 340 నుండి రూ. 350 మధ్య విక్రయిస్తున్నారు.

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ప్రియులకు ఆదివారం భోజనం భారంగా మారబోతోంది. నిన్నటి వరకు సాదాసీదాగా ఉన్న మిగతా..2లో

## భద్రాచలం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొండా సురేఖ



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరియు పట్టణ సమగ్ర అభివృద్ధి పై మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరియు పట్టణ సమగ్ర అభివృద్ధి పై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన చాంబర్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జాటోత్ రామచంద్ర నాయక్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. "భద్రాచలం పునర్నిర్మాణం మరియు పునరుజ్జీవనం" ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళికల పై చర్చించారు. మిగతా..2లో

## కొండగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- అంజన్న ఆశీర్వాద యాత్ర' ముగింపు సమయానికి ఆలయం మూసివేయడంతో, అప్పట్లో ఆయన ముఖద్వారం వద్దే మొక్కు తీర్చుకున్నారు.

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో నేడు ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా

# ఇప్పటివరకు అమలు కాలేదు

- బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం
- ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చ
- గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నామని వెల్లడి



హైదరాబాద్: ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారమే ప్రైవేటు బిల్లు : సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని, అభయహస్తం అనే దస్త్రంపై రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారని, ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నామని ప్రకటించారు. వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో తాము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించామని, తాము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామని అన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే అయినందున మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ

- జిల్లాలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మండిపడ్డారు.
- కానీ అదే కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వాళ్లు కూలేశ్వరంగా అభివర్ణించారని మండిపడ్డారు.



హైదరాబాద్: సిద్ధిపేట అభివృద్ధికి నిధులు రద్దు చేశారని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేపు సిద్ధిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో ఆయన పలు ప్రశ్నలతో బహిరంగ లేఖ రాశారు. సిద్ధిపేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం తాము చేస్తే శిలాఫలకం మిగతా..2లో

## ఇరాన్ పై దాడులను ఖండించడంలో మోదీ సర్కార్ విఫలం- ఇది పిరికితనానికి, ద్రోహానికి నిదర్శనం



- ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఖండించడంలో మోదీ ప్రభుత్వం విఫలం
- ఇది భారత నాగరికత విలువలకు ద్రోహం చేసినట్లే- కాంగ్రెస్ విమర్శలు

ఢిల్లీ : ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ లు చేస్తున్న దాడుల విషయంలో మోదీ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇరాన్ పై జరుగుతున్న వైమానిక దాడులను, ఆ దేశ అగ్రనేతల హత్యలను, అక్కడ బలవంతపు పాలనా మార్పు కోసం జరుగుతున్న ప్రయత్నాలను

## కేరళలో మరోసారి షిగెల్లా కలకలం

# 12మందికి పాజిటివ్

- పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన
- తాజాగా 12 మందికి వైరస్ సోకినట్లు వెల్లడి
- ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ అప్రమత్తం- నివారణ చర్యలు ముమ్మరం



ఢిల్లీ : కేరళలోని కోజికోడ్ జిల్లాలో షిగెల్లా వ్యాధి కలకలం రేపుతోంది. పెరువయల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎరంజికల్ ప్రాంతంలో తాజాగా మరో 12 మందికి షిగెల్లా సోకినట్లు నిర్ధరణ కావడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే కొద్ది రోజుల క్రితం నలుగురికి ఈ వ్యాధి నిర్ధరణ కాగా, వారిలో ఒక చిన్నారి మృతి చెందడం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేసింది. తాజాగా నమోదైన కేసులతో మొత్తం బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం, కొత్తగా పాజిటివ్ వచ్చిన వారిలో చాలా మంది ఇప్పటికే బాధితులైన వారి కుటుంబ సభ్యులే. దీంతో వ్యాధి ఒకే ప్రాంతంలో వేగంగా వ్యాప్తి చెందుతున్నట్టు అధికారులు భావిస్తున్నారు. ఇదే నేపథ్యంలో ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ యంత్రాంగం అప్రమత్తమై విస్తృత స్థాయిలో నివారణ చర్యలు చేపట్టింది. మిగతా..2లో

## స్వేచ్ఛా నౌకాయానం, సముద్ర మార్గాల భద్రత ముఖ్యం'

## ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ

- ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్ తో ఫోన్ లో మాట్లాడిన ప్రధాని మోదీ
- ఈద్ , నౌరోజ్ శుభాకాంక్షలు తెలిపిన పీఎం



ఢిల్లీ : పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ అధ్యక్షుడికి ఈద్ , నౌరోజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా..2లో

## తిరుమల శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం



- దేవాన్ష్ పుట్టినప్పటి నుంచీ ఏటా ఒకరోజు అన్నప్రసాద వితరణ
- సామాన్య భక్తునిలా వైకుంఠ క్యూ కాంప్లెక్స్ నుంచి వెళ్లి దర్శించుకున్న సీఎం
- మొదట్నుంటీ క్యూ కాంప్లెక్సులో వెళ్లి దర్శించుకుంటున్న చంద్రబాబు

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. సీఎం హోదాలో నేరుగా మహాద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్నా సామాన్య భక్తునిలా వైకుంఠ క్యూ కాంప్లెక్స్ నుంచి దర్శించుకున్నారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## ఏపీ పారిశ్రామిక రంగంలో

# మరో ముందడుగు

- ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు పడింది.
- ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో ఆర్సెలార్ మిట్టల్
- నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతుంది.



అమరావతి, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు పడింది. ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతుంది. గత 21 నెలల కూటమి ప్రభుత్వ కృషితో ఈ భారీ ప్రాజెక్టు సాకారం కాబోతోంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఈ ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేయనుంది.

**భారీ పెట్టుబడి .. ఆర్థిక వృద్ధి**

సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. మిగతా..2లో

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. డెయిరీ, పశుసంవర్ధక ఫారాలకు భారీ ఊరట



- ★ పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది.
- ★ పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు నిచ్చింది.
- ★ భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది.

అమరావతి, మార్చి 21 : పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు నిచ్చింది. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# ఏపీ పారిశ్రామిక రంగంలో మరో ముందడుగు

ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నక్కపల్లి, పాయకరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఉక్కు కర్మాగారం వస్తే దానిపై ఆధారపడే వందలాది చిన్న తరహా పరిశ్రమలు చుట్టుపక్కల ఏర్పడతాయి. తద్వారా పరోక్ష ఉపాధి భారీగా పెరుగుతుంది. ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి.

**23న భూమిపూజ..**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి ఈనెల 23వ తేదీన (సోమవారం) భూమిపూజ చేయనున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయం..**

గత 21 నెలలుగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన పారిశ్రామిక విధానాలు, సులభతర వాణిజ్యం వేగవంతమైన అనుమతుల వల్లే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కింది. విశాఖపట్నం పోర్టుకు సమీపంలో ఉండటంతో ముడిసరుకు రవాణా , ఎగుమతులకు ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ప్రాజెక్టు కేవలం ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్‌ను 'భారతదేశ ఉక్కు రాజధాని'గా మార్చే దిశగా వేసిన బలమైన అడుగని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో కొండెక్కిన కోడి ధర..
# మధ్య తరగతి గుండెల్లో రైళ్లు!

కోడి మాంసం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. కేవలం ఒక్క రోజులోనే భారీగా ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఏపీలో నిన్నటి కంటే ఈరోజు ఏకంగా రూ. 70 అదనంగా పెరగడం గమనార్హం. విజయవాడలో స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 380 నుండి రూ. 400 వరకు పలుకుతోంది. హైదరాబాద్ లో కిలో చికెన్ రూ. 340 నుండి రూ. 350 మధ్య విక్రయిస్తున్నారు. అసలు దీని ధర అడిగితేనే గుండె జారిపోయేలా ఉంది. కిలో నాటుకోడి ఏకంగా రూ. 800 పలుకుతోంది. అంటే దాదాపు మటన్ ధరతో పోటీ పడుతోంది. వ్యాపారులు మరియు పౌల్ట్రీ రైతుల విశ్లేషణ ప్రకారం ఈ పెరుగుదల వెనుక ఐదు కీలక కారణాలు ఉన్నాయి. తీవ్రమైన ఎండల వల్ల కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. దీంతో మార్కెట్‌లోకి రావాల్సిన సప్లై గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం రంజాన్ పండుగ కావడంతో చికెన్ వినియోగం విపరీతంగా పెరిగింది. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ రెట్టింపయింది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగాయి. అలాగే కోళ్లకు వేసే దానా ధరలు కూడా పెరగడంతో పౌల్ట్రీ రైతులు రేట్లు పెంచక తప్పడం లేదు.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..
# డెయిరీ, పశుసంవర్ధక ఫారాలకు భారీ ఊరట

భవన అనుమతుల రుసుములో సర్కార్ సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈరోజు(శనివారం) మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థలు పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ చార్జీలు మినహాయింపు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. దీంతో మరింత మందికి స్వయం ఉపాధి, సంవృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ
# కూడా ఇప్పటివరకు అమలు కాలేదు

ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలి : మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని, వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పింఛను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామన్నారని, వెంటనే పెంచాలని అన్నారు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు ఇస్తామన్నారని, వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్నారని, అదీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము పెట్టే బిల్లు పాస్ అయితే హామీలన్నీ చట్ట ప్రకారంగా అమలవుతాయని స్పష్టం చేశారు. తాము పెట్టే బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రజలు వారి ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలని కోరారు. "వచ్చే శు క్రవారం నాడు శాసనసభలో మేము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించాం. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నాం. మేము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలి. ఆరు గ్యారంటీలపై సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారు. అభయహస్తం అనే దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారు. ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదు"

## కొండగట్టులో ప్రత్యేక పూజలు
# నిర్వహించిన బండి సంజయ్

గత శనివారం నిర్వహించిన 'అంజన్న ఆశీర్వాద యాత్ర' ముగింపు సమయానికి ఆలయం మూసివేయడంతో, అప్పట్లో ఆయన ముఖద్వారం వద్దే మొక్కు తీర్చుకున్నారు. ఆ వెలితిని పూడ్చుకుంటూ నేడు మళ్ళీ ఆలయానికి విచ్చేశారు. అర్చకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గర్భాలయంలో పూజల అనంతరం బండి సంజయ్‌ను శాలువాతో సన్మానించి ఆశీర్వచనాలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, బీజేపీ నేతలు ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

## భద్రాచలం అభివృద్ధికి ప్రభుత్వం
# కట్టుబడి ఉంది: మంత్రి కొండా సురేఖ



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసానికి నిలయమని, ఆలయం, పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యాత్రికుల సౌకర్యాల మెరుగుదల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పార్కింగ్ సదుపాయాలు, రహదారుల విస్తరణ, పరిశుభ్రత పరిరక్షణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాడ వీధుల అభివృద్ధి, కల్యాణ మండపం నిర్మాణం, రామవనం అభివృద్ధి, డిజిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, తాగునీటి సరఫరా, శుభ్రమైన మరుగుదొడ్ల ఏర్పాటు వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కల్యాణ మండపాన్ని ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు లైటింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఇతర అధికారులు, ప్రాజెక్టు రూపకర్తలు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం

మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత సీఎం కూడా శ్రీవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మనవడు దేవాంశ్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి సీఎం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ ఈవో, అర్చకులు మహాద్వారం వద్ద ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, మనుమడు దేవాంశ్ తో కలిసి ఆలయం లోనికి వెళ్లిన సీఎం శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులకు పండితుల వేదాశీర్వచనాలు చేశారు. అనంతరం అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవుని ముందు అందరూ సమానమే: శ్రీవారి పాదాల చెంత పుట్టానని, ఆయన కటాక్షం వల్లే తనకు పునర్జన్మ లభించిందని బహిరంగంగా ప్రకటిస్తూ తన ఇలవేల్పుపై భక్తిభావాలను చాటుకునే సీఎం చంద్రబాబు, భక్తిని మాటల్లోనే కాదు, ఆచరణలోనూ చూపుతున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారికి తిరుమలలో ప్రోటోకాల్ ప్రకారం మహాద్వారం నుంచి నేరుగా ఆలయ ప్రవేశానికి అవకాశం ఉంది. కానీ దేవుని ముందు అందరూ సమానమేనన్న భావనతో చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో తిరుమలకు వచ్చినా క్యూ కాంప్లెక్స్ ద్వారా వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో మినహా తిరుమల వచ్చిన ప్రతిసారీ కుటుంబసమేతంగా క్యూలైన్ ద్వారానే వెళ్లి స్వామివారిని



దర్శించుకుంటున్నారు. తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన: క్యూ కాంప్లెక్స్ నుంచి దర్శనానికి వెళ్లడం ద్వారా శ్రీవారిపై తనకున్న భక్తిభావాన్ని చాటడంతో పాటు సామాన్య భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలనూ గమనిస్తూ సీఎంగా తన బాధ్యతలను చంద్రబాబు నెరవేరుస్తున్నారు. క్యూ కాంప్లెక్స్‌లో ప్రసాదం పంపిణీ, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం వంటి అంశాలు ఎలా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ లోపాలు కనిపిస్తే వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచనలు చేస్తారు. తిరుమల కొండపై భక్తుల ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమానికి ఏటా విరాళం అందజేస్తూ చంద్రబాబు కుటుంబం దాతృత్వం చాటుకుంటోంది. 1985లో ఎన్టీఆర్ హయాంలో 2 వేల మందితో ప్రారంభమైన అన్నదానం 1994లో ఎస్వీ నిత్య అన్నదాన ట్రస్టుగా రూపాంతరం చెంది, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్ ద్వారా, నిత్యం వేలాది మంది భక్తుల కడుపు నింపుతోంది. ఈ ప్రతిష్టాత్మక ట్రస్టుకు సీఎం చంద్రబాబు తన మనవడు దేవాన్ష్ పుట్టినప్పటి నుంచీ ఒక ఏడాది మినహా 11 సార్లు ఒక రోజు అన్నదాన వ్యయాన్ని విరాళంగా అందజేస్తున్నారు. 11 సార్లు: 2015, 2016 సంవత్సరాల్లో రూ. 20 లక్షలు, 2017లో రూ. 25 లక్షలు, 2018లో రూ.26 లక్షలు, 2019 నుంచి 2021 వరకు రూ. 30 లక్షలు, 2023లో రూ.33 లక్షలు, 2024లో రూ.38 లక్షలు, 2025, 2026 సంవత్సరాల్లో రూ. 44 లక్షల రూపాయల చొప్పున దేవాంశ్ పేరుతో అన్నదానం కోసం విరాళం అందజేశారు. ఇలా మొత్తం 11 సార్లు 3 కోట్ల 40 లక్షల రూపాయలు విరాళంగా అందజేసి స్వామివారిపై తమ కుటుంబానికి ఉన్న అపారమైన భక్తిని చాటుకున్నారు. మనవడు దేవాంశ్ పుట్టినరోజు సందర్భంగా ఈ ఉదయం తిరుమల శ్రీవారిని సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా దర్శించుకోనున్నారు. దర్శనానంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. అనంతరం తిరుమలలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ని సందర్శించనున్నారు.

ప్రతీ ఏటా విరాళం:

ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో ఏర్పాటు చేసిన అన్నదానం ట్రస్టు తిరుమల కొండకు వచ్చే భక్తులకు అన్నప్రసాదంతో ఆకలి తీరుస్తూనే ఉంది. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్సులో నిత్యం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతూనే ఉంటుంది. ఈ ట్రస్టుకు తన మనవడు దేవాంశ్ పుట్టినప్పటి నుంచీ ప్రతి ఏడాదీ విరాళాన్ని సీఎం చంద్రబాబు అందిస్తున్నారు. దేవాంశ్ పేరుతో అన్నదానం కోసం 12 సార్లు విరాళం అందించారు.

# 'స్వేచ్ఛా నౌకాయానం, సముద్ర మార్గాల భద్రత ముఖ్యం'

మొదటి పేజి తరువాయి

ఈ పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛను కాపాడడం, సముద్ర రవాణా మార్గాలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. అంతేకాదు ఇరాన్ లో ఉన్న భారత పౌరుల భద్రతకు సంబంధించి అక్కడి ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్ తో మాట్లాడి ఈద్ , నౌరోజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగలు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయని ఆశిస్తున్నాను. ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే మౌలిక సదుపాయాలపై దాడులను ఖండించాను."

– ప్రధాని మోదీ, ఎక్స్ పోస్టు

దౌత్య సంబంధాలు పై అమెరికా, ఇజ్రాయెల్ లు దాడులు చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్ అధ్యక్షుడితో మోదీ మాట్లాడడం ఇదే రెండోసారి. అంతకు ముందు మార్చి 12న ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు.



అప్పుడు ఇరాన్ అధ్యక్షుడు యుద్ధ పరిస్థితుల గురించి వివరించారు. అయితే భారత్ మొదటి నుంచి అన్ని సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలని, ఇదే తమ స్థిరమైన విధానమని స్పష్టం చేస్తూ వస్తోంది. వాస్తవానికి పశ్చిమాసియా సంక్షోభం మొదలైనప్పటి నుంచి ప్రధాని మోదీ – సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ , బహ్రెయిన్, కువైట్, జోర్డాన్ , ఫ్రాన్స్ , మలేషియా తదితర దేశాల నాయకులతో సంప్రదింపులు జరిపారు.

వార్ ఎఫెక్ట్

గత మూడు వారాలుగా ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ ల మధ్య దాడులు, ప్రతిదాడులు నిరంతరాయంగా కొనసాగుతూ ఉన్నాయి. ముఖ్యంగా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగి ఇజ్రాయెల్ తో సహా, తన పొరుగు దేశాల్లో ఉన్న అమెరికన్ మిలటరీ బేస్ లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తోంది. అంతేకాదు ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతం మేర జరిగే హర్మూజ్ జలసంధిని తన నియంత్రణలోకి తీసుకుంది. దీనితో ప్రపంచవ్యాప్తంగా చమురు సహా మిగతా ఇంధన సమస్యలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ కొన్ని ఎంచుకున్న చమురు నౌకలను మాత్రమే హర్మూజ్ గుండా వెళ్లేందుకు అనుమతి ఇస్తోంది.

**ఇరాన్ ప్రస్తుత పరిస్థితి ఏమిటి?**

అలీ ఖమేనీ మృతి తర్వాత, ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ సుప్రీం లీడర్ గా ఎన్నికయ్యారు. ఆయన కూడా యుద్ధ రంగంలో తగ్గేది లేదంటున్నారు. అందుకే అమెరికా, ఇజ్రాయెల్ పై ప్రతీకార దాడులు కొనసాగిస్తున్నారు. దీనితో యుద్ధం మరింత తీవ్రమవుతోంది. మరోవైపు ఇరాన్ లోని అత్యంత కీలకమైన నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ లో సంయుక్తంగా వైమానిక దాడులు జరిపాయి. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ తస్నిమ్ ధ్రువీకరించింది. అయితే ఈ దాడి తర్వాత ఎలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువడలేదని పేర్కొంది. కనుక అణుకేంద్రం సమీపంలో నివసించే ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అధికారులు తెలిపారు. ఇంతకు ముందు అంటే గురువారం ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ ద్రవీకరణ కేంద్రమైన ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ పారిశ్రామిక నగరంపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. దీనితో తమ దేశ ఎల్ఎన్‌జీ ఎగుమతి సామర్థ్యం 17 శాతం మేర పడిపోయిందని, తమకు భారీ నష్టం వాటిల్లిందని ఖతార్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది.

# కేరళలో మరోసారి షిగెల్లా కలకలం- 12మందికి పాజిటివ్

మొదటి పేజి తరువాయి

ఎరంజికల్, పూవట్టుపరంబ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించేందుకు మెడికల్ టీంలు ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు నిర్వహిస్తున్నాయి. లక్షణాలు కనిపిస్తున్న వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మరికొంతమంది అనుమానితులను ఆసుపత్రుల్లో చేర్చి, వారి నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ బావుల క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టారు. తాగునీటి వనరులను శుభ్రపరిచే పనులు వేగవంతం చేశారు. అదనంగా, ఆహార భద్రతా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. పరిశుభ్రత లేని పరిస్థితుల్లో పనిచేస్తున్న మూడు ఆహార దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన ఆహారం, తాగునీరు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితిపై పెరువయల్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు ఆర్‌వీ జాఫర్ స్పందిస్తూ, షిగెల్లా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈద్ రోజున కూడా ఆరోగ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో కలిసి సమావేశమై చర్యలను సమీక్షించినట్టు చెప్పారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో కూడా క్లోరినేషన్ పూర్తి చేసినట్టు వెల్లడించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై వివరాలు అందిస్తున్నారు. జ్వరము, విరేచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, వ్యాధి వ్యాప్తికి అసలు కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ముఖ్యంగా తాగునీటి వనరుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లలు కూడా బాధితుల్లో ఉండటంతో ఆరోగ్య శాఖ మరింత జాగ్రత్తలు తీసుకుంటోంది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను వెంటనే ఆసుపత్రులకు తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం చేపట్టిన చర్యలతో వ్యాధి వ్యాప్తిని త్వరలోనే



అదుపులోకి తీసుకురాగలమనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, పరిశుభ్రత పాటిస్తే షిగెల్లా వ్యాధిని సమర్థంగా నివారించవచ్చని ఆరోగ్య శాఖ సూచిస్తోందిి.గెల్లా అంటే ఏంటి అసలు? షిగెల్లా అనేది బాక్టీరియా (సూక్ష్మక్రిములు) వల్ల కలిగే ఒక రకమైన అంటువ్యాధి, దీనిని షిగెల్లోసిస్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రధానంగా జీర్ణవ్యవస్థను, ముఖ్యంగా ప్రేగులను ప్రభావితం చేస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు:

## ఇరాన్ పై దాడులను ఖండించడంలో మోదీ సర్కార్ విఫలం- ఇది పిరికితనానికి, ద్రోహానికి నిదర్శనం

మొదటి పేజి తరువాయి

అడ్డుకోవడంలో మోదీ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించింది. దాడులను ఖండించకపోవడం నైతిక పిరికితనానికి చిహ్నమని, భారత నాగరికత విలువలకు ద్రోహం చేయడమేనని పేర్కొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం ఎక్స్ వేదికగా మోదీ సర్కార్ పై విరుచుకుపడ్డారు. "ప్రధాని మోదీ తనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులతో గొప్ప స్నేహం ఉందని చెప్పుకుంటారు. మరి ఆ గొప్ప స్నేహాన్ని ఉపయోగించి, యుద్ధాన్ని ఆపడానికి మోదీ ఎందుకు చొరవ తీసుకోవడం లేదు" అని ప్రశ్నించారు. "ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు ప్రారంభమై సరిగ్గా 21 రోజులు లేదా మూడు వారాలు అవుతోంది. ప్రధాని మోదీ తన ఆర్భాటపు ఇజ్రాయెల్ పర్యటన ముగించుకుని, తిరిగి భారత్ కు వచ్చి కూడ 23 రోజులైంది. కానీ, ప్రస్తుతం భారత్ లో సహా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అస్థిరతకు దారితీసిన అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులను మోదీ సర్కార్ ఖండించిందా? కనీసం విమర్శించిందా? అంటే, దానికి సమాధానం లేదు (నో). పోనీ అమెరికా–ఇజ్రాయెల్ లో ఇరాన్ అగ్రనేతలను లక్ష్యంగా చేసుకొని హత్యలు చేస్తోంది. కనీసం మోదీ ప్రభుత్వం ఆ హత్యలను ఖండించిందా? అంటే, దానికి కూడా సమాధానం లేదు (నో). ఇరాన్ లో అంతర్యుద్ధం వచ్చేలా, అక్కడి



ప్రభుత్వాన్ని కూల్చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న క్రూరమైన ప్రయత్నాలను మోదీ సర్కార్ విమర్శించిందా? అంటే, దానికి సమాధానం లేదు (నో). పోనీ ఇరాన్ పై చేస్తున్న బాంబు దాడులను, అలాగే గల్ఫ్ దేశాల్లోని ఇంధన, ఇతర మౌలిక సదుపాయాలపై ఇరాన్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని చెబుతూ, మోదీ ప్రభుత్వం ఏమైనా దౌత్యప్రయత్నాలు చేసిందా? ఏమైనా చొరవ తీసుకుందా? కాల్పుల విరమణ కోసం ప్రధాని మోదీ తన స్నేహాన్ని ఉపయోగించారా? అంటే, దానికి సమాధానం లేదు (నో). ఈ నాలుగు 'నో'లు మోదీ ప్రభుత్వ నైతిక పిరికితనాన్ని, భారత నాగరికత విలువల పట్ల చేస్తున్న రాజకీయ ద్రోహాన్ని ప్రతిబింబిస్తున్నాయి."

**- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్ ) ఎక్స్ పోస్ట్**

మరింత తీవ్రమవుతున్న యుద్ధం

గత మూడు వారాలుగా కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గే సూచనలు కనిపించడం లేదు. శనివారం తెల్లవారు జామున కూడా ఇరాన్ తమపై క్షిపణులు ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. మరోవైపు, తమ ప్రధాన చమురు కేంద్రాలు ఉన్న తూర్పు ప్రాంతంలో కేవలం 2 గంటల వ్యవధిలో 20 డ్రోన్ లను కూల్చివేసినట్లు సౌదీ అరేబియా వెల్లడించింది. మరోవైపు ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లోని ఇంధన కేంద్రాలపై దాడులు చేస్తున్న ఇరాన్ , ఇకపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలపై కూడా దాడులు చేస్తామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, అమెరికా మరిన్ని యుద్ధ నౌకలను, మరో 2500 మెరైన్స్ ను పశ్చిమాసియాలో మోహరిస్తోంది. కాగా, ఇప్పటి వరకు జరిగిన యుద్ధం వల్ల ఇరాన్ లో 1300 మందికి పైగా, లెబనాన్ లో 1000 మందికి పైగా, ఇజ్రాయెల్ లో 15 మంది, అమెరికాకు చెందిన 13 మంది సైనికులు మరణించారు. లెబనాన్ , ఇరాన్ ల్లో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ

మొదటి పేజి తరువాయి

మీది ఎందుకని ప్రశ్నించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రావడానికికంటే ముందు జిల్లాకు రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1,070 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత సిద్దిపేటకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట నియోజకవర్గం లేదన్నట్లుగా ఇన్నాళ్లు వ్యవహరించారని విమర్శించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం పేరిట సిద్దిపేటలో అడుగుపెడుతున్న ముఖ్యమంత్రికి తాను పలు ప్రశ్నలు సంధించదలుచుకున్నానని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ పామాయిల్ ఫ్యాక్టరీ అని పేర్కొన్నారు. కానీ అదే కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వాళ్లు కూలేశ్వరంగా అభివర్ణించారని మండిపడ్డారు. ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన కృషి ఫలితమే అన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటు, పామాయిల్ తోటల సాగులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. 2021 జూన్ 5న తొలి పామాయిల్ మొక్కను నాటింది తానేనని వెల్లడించారు. 2022 జనవరి 12వ తేదీన 62 ఎకరాల భూమి కేటాయించి, మార్చి 4న భూమికి ఫెన్సింగ్ పనులు మరియు స్టోరేజ్ వాటర్ రిజర్వాయర్‌ను ప్రారంభించామని తెలిపారు 2023 ఏప్రిల్ 4న ఫ్యాక్టరీకి పునాదిరాయి వేసి పనులు ప్రారంభించామని అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత్ర కొండంత అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం పాత్ర గోరంత కూడా లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,070 కోట్ల నిధులను అర్ధాంతరంగా రద్దు చేశారని ఆరోపించారు. నిధులను రద్దు చేయడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అధికారిక పర్యటన చేస్తున్నందున, ఆ నిధులన్నీ తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 వేల మందికి పైగా రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రూ.170 కోట్ల మేర రైతు భరోసా నిధులు రాలేదని, వాటిని రేపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరై, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రద్దయి ఆగిపోయిన పనుల జాబితాను ఆయన పేర్కొన్నారు. రంగనాయకసాగర్ టూరిజం, కోమటిచెరువు శిల్పారామం, సిద్దిపేట నియోజకవర్గ ఔటర్ రింగు రోడ్డు, తోర్నాలలో బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల, మిట్టపల్లిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భవనం, సిద్దిపేటలో క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ హబ్, టు టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం, త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం, సిద్దిపేట–ఇల్లంతకుంట ఫోర్‌లేన్ రోడ్డు, సిద్దిపేట–కిష్టాపూర్ రహదారి, సిద్దిపేటలో మల్టీపర్పస్ ఆడిటోరియం, సిద్దిపేట బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ ఆగిపోయాయని అన్నారు.

# ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు



**విజేత,ప్యాపిలి :** మండలంలో ముస్లిం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో స్థానిక మహబూబ్ సుభాని కట్ట నుంచి ముస్లిం సోదరులు సామూహికంగా తక్బీర్ పఠిస్తూ ఈద్గా చేరుకున్నారు. ఈద్గా లో ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ ఈద్ ప్రాముఖ్యతను వివరించారు. నెల రోజుల ఉపవాసాల ద్వారా పేదల ఆకలి దప్పుల బాధ స్వయంగా తెలుసుకోవాలన్నదే రంజాన్ ఉద్దేశ్యం అన్నారు. ఉన్నంతలో కొద్దిగా పేదలకు దానధర్మాలు చేయాలన్నారు. ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండల పరిధిలోని రాచర్ల, జలదుర్గం, చిన్న పొదిళ్ల, పోతుదొడ్డి, కొమ్మెమర్రి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి గ్రామాల్లోనూ వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్





**విజేత మామడ:** ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాలు,మసీదులు ప్రార్థనలతో నిండిపోయాయి. ప్రజలు శాంతి, సోదరభావాన్ని చాటుతూ ఈద్ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పరస్పరం అలయ్ బలయ్ చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ వేడుక జరుపుకున్నారు.

# ఐక్యతే శక్తి--స్నేహమే బలం

ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా అభివృద్ధి సాధిద్దాం.

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి వారికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ పండుగ సౌహార్దం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలను సమానంగా గౌరవించడం, వారి పండుగలలో భాగస్వామ్యం కావడం తన కుటుంబం ఎప్పటి నుంచో అనుసరిస్తున్న సంప్రదాయమని తెలిపారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు తావు లేకుండా, అభివృద్ధి, ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా, సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ముస్లిం సోదరులు యువ నాయకుడి చర్యను అభినందిస్తూ, ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూర్ లో ఘనంగా ఘనంగా ఈద్ వేడుకలు...

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బి ఎస్ ఆర్






**విజేత తాండూరు :** తాండూరు పట్టణంలోని రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని.ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ మత సామరస్యానికి రంజాన్ వేడుక ప్రతికగా అని ముస్లిం పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు

# గుడిని ధ్వంసం చేసి విగ్రహాల తొలగింపు







బొగ్గు మంటున్న హిందూ సంఘాలు.

జేపీ వెంచర్ యజమాన్యం వెంటనే గుడిని అభివృద్ధి చేయాలి అని డిమాండ్.

అభివృద్ధి పేరుతో ఆలయాల కూర్చి వేత అన్యాయం.

హిందూ వాహిని వీర పట్నం జిల్లా సంయోజక్ అభిషేక్ రెడ్డి.

**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం మార్చి 21 :-** ఇబ్రహీంపట్నం పరిధిలోని జేబి వెంచర్ లో అతి పురాతన దేవాలయం అయినటువంటి చౌడమ్మ, మల్లికార్జున స్వామి దేవాలయంను ధ్వంసం చేసి విగ్రహాలను తొలగించారు అని హిందూ వాహిని వీర పట్నం జిల్లా సంయోజక్ అభిషేక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం జెబి వెంచర్ లో మల్లికార్జున గుట్టను ధ్వంసం చేసి ఇక్కడ ఉన్న చౌడమ్మ, మల్లికార్జున స్వామి విగ్రహాలను అపహరించారన్న సమాచారంతో ఇక్కడికి వచ్చామని ఇక్కడ చూస్తే నిజంగానే గుట్ట మొత్తం ధ్వంసం చేసి విగ్రహాలను తొలగించారు. అతి పురాణమైన, మహిమాన్వితమైన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అసలు ఈ విగ్రహాలను విగ్రహాలను ఎక్కడికి తీసుకెళ్లారు...? ఎందుకు తీసుకెళ్లారు...? అనే విషయంపై పోలీసులు విచారణ జరపాలని, ఈ గుడికి సంబంధించి 54 ఎకరాలు ఉందని వినికిడి. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి ఈ గుడి భూములు రక్షించాలని, జేబీ వెంచర్ యాజమాన్యం ఈ వెంచర్ అభివృద్ధి చేస్తూ గుడిని మాత్రం నిర్లక్ష్యం చేసిందని యజమాన్యం వెంటనే స్పందించి గుడి పునర్నిర్మానం చేపట్టి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, రోహిత్, రాఘవేందర్, జెనిగా శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, పవన్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి ఎం ఎల్ ఏ గండ్ర..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి మంజూరు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి టౌన్ మరియు రూరల్ మండలం 63 మంది లబ్ధిదారులకు 17,45,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను, గణపురం మండలంలోని 58 మంది లబ్ధిదారులకు 23,96,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,రేగొండ మరియు కొత్తపల్లి గోరి మండలాల్లో 88 మంది లబ్ధిదారులకు 28,44,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంలాంటిదని తెలిపారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు,ఇతర అత్యవసర అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని,ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ ఇళ్లు కట్టిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# 6 గ్యారంటీలు, 420 హామీలకు పాడే కట్టిన బడ్జెట్

బీజేపీ జిల్లా

కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి

**విజేత:మొగుళ్ళపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన (2026 2027) వార్షిక బడ్జెట్ 6 గ్యారంటీలు, 420 హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాడే కట్టిందని బీజేపీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అది అంకెల గారడి మాత్రమేనని, ఇది ప్రజలను వంచించే దగా బడ్జెట్ అని విమర్శించారు. తులం బంగారం హామీ తుస్ అయిందని, ప్రతి నెల రూ.2,500ల ఊసే లేదని ఎద్దేవా చేశారు. రైతు భరోసా రెండు విడతలు ఎగ్గొట్టారని, కౌలు రైతులు, కూలీల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. రూ.5 లక్షల భరోసా కార్డుకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం చేతకాక మళ్లీ రూ. లక్ష కోట్ల అప్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గుచేటని మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ నిధులపై ఆధారపడడం తప్ప..రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా ఏమి చేసింది లేదని విమర్శించారు. విద్యాశాఖకు 16 శాతం నిధులు ఇవ్వాలని కమిషన్ చెబితే కేవలం 8 శాతానికే పరిమితం చేశారని గుర్తు చేశారు. బీసీలకు 4 శాతం కేటాయింపులు చేయడం వారిని అవమానించడమేనని, ఎస్సీ, ఎస్టీలకు సైతం అన్యాయం జరిగిందని మల్లారెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. దావోస్ గ్లోబల్ సమ్మిట్ పేరుతో లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చామని చెబుతున్న ఆర్థిక మంత్రి ఆ వివరాలను వెల్లడించే దమ్ముందా? అని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో పేద ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు.

# మతాలకు అతీతంగా ఉద్యోగులదంతా ఒకటే కుటుంబం-- ఏలూరి శ్రీనివాసరావు







**విజేత ఖమ్మం ప్రతినిధి :-** నెలరోజులపాటు పవిత్ర ఉపవాస దీక్షను పూర్తి చేసుకుని ఈద్-ఉల్-ఫితర్ పండుగను చేసుకుంటున్న ముస్లిం సోదరుల కుటుంబ సభ్యులను రంజాన్ పర్వదిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీజీజాక్ సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మరియు ఖమ్మం జిల్లా టీజీవో, టీఎన్జీవో నాయకులు పవిత్ర రంజాన్ పర్వ దినోత్సవం సందర్భంగా ముందుగా టిఎన్జీవో కాలనీలోని ఈద్గాని సందర్శించి అభివృద్ధికి పలు సూచనలు చేశారు, అనంతరం టిజీవో మాజీ అధ్యక్షులు, ఎస్కె ఖాజా మియా, ప్రొఫెసర్ ఎండి జకీరుల ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎండి ముజాహిద్దీన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్ కే అలీం, టైగ్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నయం, డ్రైవర్ సంఘం హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఎస్ కే సలీం, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అస్లాం, వైస్ ప్రెసిడెంట్ గఫూర్, ఎస్ టి ఓ షబ్బీర్ పాష, షామీద్దీన్, పాషా మీయ, యాకూబ్ పాషా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్, డిపిఓ సలీం, ఖమ్మం జిల్లా వివిధ ఉద్యోగ సంఘ బాధ్యుల ముస్లిం కుటుంబాలను సందర్శించడం జరిగింది , ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ పవిత్ర మాసంతో, ప్రతి ఒక్కరూ మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని తోటివారి పట్ల సోదరి భావాన్ని కరుణ సహాయ గుణాన్ని అలవర్చుకోవాలని, ఈ అంశాలని రంజాన్ ద్వారా మనకు తెలుసుకోవాల్సిన ముఖ్యంశాలను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో కోశాధికారి సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డా. పి. విజయ్ కుమార్, టి ఎన్ జి ఓ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, టి ఎన్ జి ఓ సంయుక్త కార్యదర్శి, బి. చంద్రశేఖర్, ఇ. కోనార్, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రుక్మారావు, డ్రైవర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు , మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, కార్యదర్శి గోపాల్ రావు, టీఎన్జీవోస్ నాయకులు ఎర్ర రమేష్ , హనుమకొండ మెడికల్ అండ్ హెల్త్ ఏవో రమేష్ బాబు, మరియు ఖమ్మం జిల్లా డ్రైవర్స్ సంఘ కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు కిరణ్ కుమార్, వెంకన్న, శ్రీనివాస రావు, నాగేశ్వరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు భేష్

టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

# యంఫార్మసీ విద్యార్ధినికి చేయూత

**విజేత ఖమ్మంప్రతినిధి :** పరమత సహనం,నిరుపేదలకు సాయం రంజాన్ పర్వదిన సందేశమని, అట్టి రంజాన్ పర్వదినం నాడు యంఫార్మసి విద్యార్థినికి చేయూత అందించిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందరు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కోరారు శనివారం నాడు టిఎన్జీఓ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యంఫార్మసి విద్యార్థిని కందిమళ్ళవైష్ణవికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా అందించిన ఇరవైవేల రూపాయల చెక్కును ఏలూరి శ్రీనివాసరావు అందజేశారు. ట్రస్ట్ చేయూత సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన కందిమళ్ళవీరాస్వామి, ఉషారాణి దంపతుల కుమార్తె అయిన వైష్ణవి ఉన్నత విద్యకు తల్లిదండ్రులు అభ్యర్ధన మేరకు చేయూత అందించాలని తీసుకున్న నిర్ణయం మేరకు ఈరోజు చెక్కుద్వారా అందించామని ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీఓ జిల్లా ప్రధానకార్యదర్శి మోదుగువేలాద్రి, టీఎన్జీఓ జిల్లా నాయకులు సూరంపల్లి రాంబాబు,తాళ్ళూరి శ్రీకాంత్, కోటమర్తి రుక్మారావు,విద్యార్థిని తల్లి కందిమళ్ళ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్

చలివేంద్రం గ్రాండ్ ఓపెనింగ్






**విజేత ఖమ్మం ప్రతినిధి :-** జిల్లా పరిషత్ సెంటర్ లో మా ఆటో రెగ్జిన్ వర్క్ ప్రొప్రైటర్ యాసిన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం గ్రాండ్ గా ఓపెనింగ్ చేయడం జరిగింది దీంట్లో భాగంగా ముఖ్యఅతిథిగా తుమ్మల యుగేందర్ . మరియు డిసిసి కార్పొరేషన్ చైర్మన్ దీపక్ చౌదరి మరియు జిల్లా. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జెడ్పీ సెంటర్ నందు ప్రతిరోజు రద్దీగా ఉంటుందని అక్కడ ప్రజలు బాగా ద్రాహంతో ఉంటారని ప్రజల ద్రాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ డిసిసి సెక్రెటరీ ముక్రమ అలీ ఖాన్ గ మరియు రాక్, జానీ గ మరియు అక్కడ ఉన్న స్థానికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో దళితులకు తీరని అన్యాయం










చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు ఊసే లేదు.

బడ్జెట్‌లో దళిత సంక్షేమానికి భారీ కోతలు

కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం

బడ్జెట్ లో దళితులకు నిధులు పెంచాలి

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ డిమాండ్

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** దళితుల సంక్షేమానికి చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి పథం చూపిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరించి దళితులను మోసం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ గేట్ ఎదురుగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచిందని తెలిపారు. దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం'దళిత బంధు' పేరుతో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కెవిపిఎస్ టూ టౌన్ అధ్యక్షులు సుభాష్ పివాల్, జిల్లా నాయకులు కర్లకుంట నరేష్, పగిడిపల్లి వెంకట్రావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్ మోటార్ ప్రారంభం

గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని దామారకుంట గ్రామంలో స్మశాన వాటిక నర్సరీ లో సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పాలక వర్గ సభ్యులతో కలిసి నూతన బోరుమోటార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్ వార్డ్ సభ్యులు రాజబోయిన రమేష్,బక్కల ప్రభు,బక్కల సంజీవ,కార్యకర్తలు పత్తి భాను, నేలపల్లి వెంకటేష్,ఆకుల బాలరాజు,లైన్మెన్ బాలరాజు, మల్టీపర్పస్ వర్కర్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని విద్యానగర్ లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి అభివృది పనులు ప్రారంభించిన సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పనిని పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కొండని లక్ష్మి కర్ణాకర్,దండు కర్ణాకర్,కొండనోళ్ళలక్ష్మీ నరేష్,నీరుడి రాజు,బోయిని మల్లేష్,గ్రామస్థులు చిగురుపల్లి రాజయ్య,చిగురుపల్లి చంద్రయ్య,లక్ష్మీ,దొండ మహేష్,సురేష్,పలువురు పాల్గొన్నారు.

# రైతులు నూనె గింజల పంటల సాగును పెంచాలి



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం రైతు వేదికలో రైతులకు నానో ఎరువుల వినియోగం,నూనె గింజల పంటల ప్రోత్సాహంపై రైతులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కృషి విజ్ఞాన కేంద్రం కరీంనగర్ హెడ్ డాక్టర్ హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రౌండ్‌నట్,నువ్వులు, సన్‌ఫ్లవర్ వంటి నూనె గింజల పంటల సాగును ప్రోత్సహిస్తూ,ఆధునిక సాగు పద్ధతులు,మెరుగైన విత్తనాలు,సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు నానో ఎరువుల సరైన వినియోగం,మోతాదు, ప్రయోజనాలపై నిపుణులు వివరించారు. నానో యూరియా, నానో డిఏపీ వాడకం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గడం,పంట దిగుబడి పెరగడం పోషక పదార్థాల వినియోగ సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ రైతులు పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని రమేష్,మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల ప్రణయ్, ఉప సర్పంచ్ పూదరి పర్శరాములు,గ్రామం లోని రైతులు పాల్గొన్నారు.

# తాడ్వాయి శబరిమాత ను దర్శించుకున్న పొన్కల్ గ్రామ భక్తులు...





**విజేత మామడ:** సచ్చిదానంద స్వరూపినిగా,రామభక్త పరాయణురాలిగా జీవించిన కాలంలో లక్షలాది మంది భక్తులకు అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు శ్రీ శబరి మాతాజీ అమ్మ..నిర్వికల్ప మహా సమాధి పొంది ఇరవై ఐదు సంవత్సరాల పైనే అయ్యింది. కాగా శనివారం రోజున పొన్కల్ నుండి హైదరాబాద్ బయలుదేరే ఆర్టిసి బస్సులో కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి కి పొన్కల్ గ్రామ భక్తులు,ఆశ్రమ భక్తులు,ప్రజలు గ్రామ ప్రముఖులు కొరిపెల్లి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో యాభై మందికి పైగా శబరిమాతా ను దర్శించుకుని ఆశ్రమంలో గడిపి వచ్చారు.

# రాష్ట్ర బడ్జెట్ లో 56 శాతం ఉన్న బీసీలకు అన్యాయం

రూ. 3.24 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు రూ.12,311 కోట్ల రూపాయలేనా..?

ఇదిక్కెడి సామాజిక న్యాయం

బీసీ సంక్షేమ సంఘము ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలను తీవ్ర నిరాశకు గురి చేసిందని, జనాభాలో సగభాగానికి పైగా 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్ లో కూడా జనాభా ప్రాతిపదికన కేటాయింపులు చేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేవలం 3.85 శాతం మాత్రమే బీసీలకు కేటాయించి, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ కేటాయింపులు ఎవరి మెప్పు కోసమని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్ లో 56 శాతం ఉన్న బీసీలకు కేవలం రూ. 12,511 కోట్లను, బడ్జెట్ లో కేవలం 3.85 శాతం మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీనా...? లేక ఎన్నికల మోసమా అని ప్రశ్నించారు. ప్రతి ఏడాది బీసీల కోసం రూ.20వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తామని చెప్పారని, కానీ రెండేళ్లలో రూ.5 వేల కోట్లను కూడా ఖర్చు చేయకపోవడం అమలులో లోపమా..? బీసీలంటే లెక్కలేని తనమా కాంగ్రెస్ పెద్దలు బీసీ సమాజానికి తెలపాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమం అంటున్నారు, ఫ్రీ బస్సులు, గ్యాస్ లు , కరెంట్, పెన్షన్లు నిజమే, కానీ ఎంతకాలం సబ్సిడీల మీదే బతకాలని, బీసీలు ఎప్పుడు సాధికారులుగా, స్వావలంబన పొందేవారిగా గుర్తింపు పొందుతారన్నారు. వృద్ధి అంటున్నారు. ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు, కారిడార్లు..ఇవి అగ్రవర్ణాలు కార్పొరేట్ల కోసమేనన్నారు. బీసీలకు ఇండస్ట్రీలో వాటా ఉండదని, వ్యాపారంలో స్థానం ఉండదని, భూమి ఉండదని, ఆస్తి ఉండదని, ప్రభుత్వ ఉచితాల మీద ఆధారపడి బతకడం తప్ప మరేమీ లేదన్నారు. కులవృత్తులు, సంచార జాతర వారు కాంగ్రెస్ పెద్దలకు కనిపించరా..? అన్నారు. కౌలు రైతులు, చిన్న రైతులు ఎక్కువగా బీసీలే..కాబట్టి పాలసీలో అందరూ రైతులు ఒకటేనని చెప్పి, భూమి ఎక్కువగా ఉన్న అగ్రకులాల వారికి ఎక్కువగా సబ్సిడీలు ఇస్తూ..సంపదను దోచుపెడుతున్నారన్నారు. కానీ ఎలాంటి భూమి లేని 50 లక్షల నిరుపేద బీసీ కుటుంబాలకు ఈ బడ్జెట్ వలన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు. విద్యా, ఉద్యోగాలు మాటల వరకేనని, బీసీ విద్యార్థులకు స్పెషల్ సపోర్ట్ లేదని, స్కాలర్షిప్ బకాయిలు సుమారు రూ.15 వేల కోట్లను చెల్లించడం లేదని, వేరే రాష్ట్రాల్లో చదివితే ట్యూషన్ ఫీ చెల్లించడం లేదని, ఉద్యోగ రిక్రూట్మెంట్ లో 42 శాతం అమలు లేదని, స్వయం ఉపాధికి కార్పొరేషన్లకు తగిన కేటాయింపులు లేవని, ఇలా విద్య లేకుండా, ఉద్యోగం లేకుండా, ఆర్థిక సహాయం లేకుండా..బీసీలు ఎలా ఎదుగుతారో కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ సమాజానికి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చేతల్లో బీసీలు కనిపించరని, 78 ఏళ్లుగా కేంద్రం, రాష్ట్రాలు బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయని, బీసీలు మేల్కొని ఐక్యంగా పోరాటకపోతే ఈ మోసాలు ఎప్పటికీ ఆగవన్నారు. ఈ బడ్జెట్ బీసీ మెజార్టీ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఇది కొందరికి మాత్రమే అవకాశాలు ఇచ్చే బడ్జెట్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ చెమటోడ్చి సగభాగానికి పైగా సంపదను సృష్టించే బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత ఏడాది రూ.11,405 కోట్లను కేటాయించి, ఖర్చు కూడా చేయలేదన్నారు. 2024-25 సంవత్సరంలో రూ. 9,200 కోట్లు కేటాయించి..కేవలం రూ.2,080 కోట్లను మాత్రమే ఖర్చు చేసిందని, 2025-26 సంవత్సరంలో రూ.11,400 కోట్లు మాత్రమే కేటాయించి, కేవలం 3వేల కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఈ ఏడాది కూడా బీసీలకు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అదే కథ పునరావృతం అవుతుందోనని వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు

# ముత్తారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ఉప ముఖ్యమంత్రి కి ఆహ్వానం



**విజేత ముదిగొండ :-** ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామం ఈనెల 27 రాత్రి 7.00 గంటలకు జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం నకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నీ ఈరోజు ది 21.03.2026 శనివారం నాడు హైదరాబాద్ ప్రజా భవన నందు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ నాయకత్వంలో కలిసి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు బడ్జెట్ సమావేశాల వలన వత్తిడి ఉన్నా తప్పకుండా ఈసారి ముత్తారం సీతారాముల కళ్యాణానికి తప్పక వస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ లంజపల్లి మమత, దేవాలయ చైర్మన్ లతా, వనం వారి కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,మాజీ చైర్మన్ తుళ్లూరి జీవన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్ట వీరయ్య, ముప్పారపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి... డాక్టర్ పెంటయ్య..

యుద్దల వల్ల అందరికీ నష్టం, ప్రపంచ శాంతి కావాలి... ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్....

ప్రతి యుద్ధంలో అమెరికా పాత్ర, అమెరికా గుండె ప్రజలు పోరాడాలి.. కే రాజయ్య...

బీరంగూడలో రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తలు...




**అమీన్ పూర్ విజేత :** బీరంగూడలో మంజీర విజ్ఞాన కేంద్రం ఎంబికె ఆధ్వర్యంలో యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే అంశం పైన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ పెంటయ్య, ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, కే రాజయ్య లు హాజరై మాట్లాడారు .. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికన్స్ సామ్రాజ్యవాదనని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలి అని అన్నారు, యుద్ధాల వల్ల ఏ ఒక్కరికి మంచి జరగదని, ఇరువైపుల నష్టం జరుగుతుందని వారు అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం వ్యతిరేకిస్తేనే ప్రపంచ శాంతి ఉంటుందని వారు అన్నారు. అమెరికన్ దొంగలకు మూటగా వ్యవహరిస్తుందని , ఏకపక్షంగా బెదిరిస్తుందని, అంతర్జాతీయ సూత్రాలను తుంగలో తొక్కుతుందని వారు అన్నారు, అమెరికా చెప్పు నట్లు వినని దేశాల పైన యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు, అమెరికన్ వైఖరిని అందరు ఖండించాలని అన్నారు. ప్రపంచంలో ఏ మూల యుద్ధం జరిగిన అందులో అమెరికా పాత్ర ఉంటుందని, అమెరికా నిధులు, ఆయుధాలు వారికి అందుతాయని వారు అన్నారు ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాద ధోరణి నశించాలని, యుద్ధాల వల్ల సామాన్య ప్రజానీకానికే తీరని నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. శనివారం బీరంగూడ సాయి కాలనీలోని మంజీరా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి.. యుద్ధం వద్దు - శాంతి కావాలి" అనే నినాదంతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు. -తన స్వార్థ ప్రయోజనాల కోసం అమెరికా వివిధ దేశాల మధ్య చిచ్చు పెడుతూ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోందని విమర్శించారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్షతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేస్తోందని మండిపడ్డారు. యుద్ధాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టంతో పాటు సామాన్యులు ఆకలిచావులకు గురవుతున్నారని, ప్రస్తుత తరుణంలో ప్రపంచానికి యుద్ధం కంటే శాంతి, సహజీవనం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం శాంతి పక్షాన నిలబడాలని, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా గళం విప్పాలని పిలుపునిచ్చారు. అమెరికా పెత్తందారీ పోకడలను ఎండగట్టడం, యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. - ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు,మంజీరా విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు, ఎంజివో ప్రకాష్, శివరాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సకల వసతులతో కూడిన విద్యాలయానికి ప్రణాళిక

తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థల పరిశీలన.

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి





**విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రాజెక్టు ప్రారంభించడానికి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి ఇంటిగ్రేటెడ్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలంను ఉన్నత అధికారులతో పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు అవసరమగు స్థలంను మర్కూక్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ను శనివారం పరిశీలన చేశారు. ఇంజనీర్లు గీసిన ప్రణాళికను పరిశీలన చేసి అవసరమగు సూచనలు చేశారు. ముఖ్యంగా విశాలమైన తరగతి గదులు,ప్రీ ప్రైమరీ పిల్లలకు ఆటస్థలం,పరికరాలు ప్రైమరీ 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు గదులు ఆటస్థలం ప్రక్కన 603 సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల స్థలంలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు నూతన నిర్మాణం ల్యాబ్ లు లైబ్రరీలు నిర్మాణం ఇండోర్ గేమ్స్ గురించి పలు సూచనలు చేసి సమగ్రమైన రూపంలో ఇవ్వడానికి సూచించారు. శంకుస్థాపన లోగా పూర్తిగా వివరాలు ఇవ్వాలని కోరారు. అనంతరము కస్తూర్బా బాలికల విద్యాలయం సందర్శించి పిల్లలలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ డబ్ల్యూ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి,మర్కూక్ మండల రెవెన్యూ అధికారి సరిత,మండల విద్యాధికారి వెంకటరాములు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్ బో స్కూల్ వద్ద తల్లిదండ్రుల ఆందోళన



**అమీన్‌పూర్: విజేత :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని రెయిన్ బో పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. పాఠశాల ఫీజులను ఇష్టానుసారంగా పెంచుతూ.. అదనపు ఖర్చుల పేరుతో తమపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల గేటు ముందు శనివారం ధర్నా చేపట్టారు. స్పోర్ట్స్ డ్రెస్సులు, ఎక్స్‌ట్రా మెటీరియల్స్, యాక్టివిటీ ఫీజుల పేరుతో యాజమాన్యం భారీగా డబ్బులు వసూలు చేస్తోందని తల్లిదండ్రులు మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఒక్కో విద్యార్థిపై సుమారు రూ.20వేల వరకు ఫీజులు పెంచారని వారు ఆరోపించారు. పాత పాఠ్యపుస్తకాలు వాడుకోవడానికి అనుమతించకుండా, కచ్చితంగా కొత్తవే కొనాలని నిబంధనలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట మార్కెట్‌లో రూ.150 నుండి రూ.200 వరకు లభించే పుస్తకాలను, స్కూల్‌లో రూ.400 వరకు అమ్ముతున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఆందోళన సమయంలో ప్రిన్సిపాల్ వచ్చి, ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అయితే, తక్షణమే ఫీజులు తగ్గించకపోతే తమ పిల్లలకు టీసీలు ఇవ్వాలని, తాము వేరే పాఠశాలలో చేర్పించుకుంటామని తల్లిదండ్రులు తెగేసి చెప్పారు. ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించామని, ప్రభుత్వం స్పందించి ఫీజులను నియంత్రించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు ఉందో స్పష్టంగా ప్రదర్శించాలని, పారదర్శకత పాటించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భాచుపల్లి లోని హరితవనం కాలనీలో శ్రీ సీతారామ నవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి వార్డు మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ఉదయం పందిరి రాకతో స్వామివారి కల్యాణోత్సవాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా పందిరి రాట ధ్వజారోహణం, పసుపు దంచటం వంటి సంప్రదాయ కార్యక్రమాలతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. భక్తుల నినాదాలు, మంగళవాద్యాల మధ్య వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది. శ్రీరామ నవమి పండుగ చైత్ర శుద్ధ నవమి రోజున జరుపుకుంటారు. శ్రీరాముడి జన్మదినంగా భావించబడుతుంది. మహావిష్ణువు యొక్క ఏడవ అవతారమైన శ్రీరాముడు ధర్మాన్ని స్థాపించడానికి, దుష్టులను సంహరించడానికి అవతరించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జీవితం మానవతా విలువలకు, న్యాయానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం విశిష్టమైనది. లోకక్షేమం, సకల దోష నివారణకు ఈ కళ్యాణం ప్రతీకగా భావిస్తారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పుణ్యఫలాలను పొందుతారని విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హరితవనం కాలనీవాసులు, బీజేపీ నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## చనిపోయిన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకట రమణ రెడ్డి ఆత్మీయ పరామర్శ..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన పడిదల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎం ఎల్ ఏ గండ్ర వెంకట రమణారెడ్డి శుక్రవారం బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతి చెందిన పడిదల సమ్మక్క పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ, పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుడిమల్ల రమేష్, రాస ప్రశాంత్, రావిశెట్టి రమేష్, దేవునూరి కుమారస్వామి, కుటుంబ సభ్యులు పడిదల స్వామిరావు, దేవేందర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం రంజాన్ సందర్భంగా వికారాబాద్ పట్టణం ఆలంపల్లి దర్గా వద్ద సామూహిక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి, ఆత్మీయ ఆలింగనం చేసుకొని బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన, రంజాన్ ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుకను ఘనంగా జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామంలోని వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు గయాజ్ ఇంటికి వెళ్లిన ఆయన గ్రామంలో నూతనంగా గెలిచిన బి ఆర్ ఎస్ పార్టీ వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికాం ప్రతినిధిగా ఎన్నికైన బండారి గంగాధర్!

### ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పూలబుకే ఇచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ మాట్లాడుతూ నా పైన ప్రేమ అభిమానాలు ఉంచి కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకమైన జిల్లా పదవిని ఇచ్చినందుకు ఇలాంటి నిర్భయం లేకుండా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి మరింత బాధ్యతగా శక్తివంతంగా పనిచేస్తానని మీ ఆశీస్సులు నాకు ఎప్పటికీ ఉండాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుకు మరియు మమ్మల్ని గౌరవించిన జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. శ్రీశైలం యాదవ్ రాధాకృష్ణ మన్నె శ్రీనివాస్, మాలోత్ లక్ష్మణ్,మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు,సురేందర్ గౌడ్,మన్నె వెంకటేష్,ఆంజనేయులు గౌడ్,ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ వార్షికోత్సవం



ఘనంగా లక్ష పూలతో పుష్పార్చన-కుంకుమార్చన

ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి శ్రీ.శ్రీ.శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లిలో కొలువుదీరిన శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ ఆలయ వార్షికోత్సవం శనివారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. పరమహంస పరివ్రాజకచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉమాకేదారీశ్వరి ఆలయంలో స్వామి మదనానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 10 వరకు మంటప ప్రవేశం, పుణ్యాహవచనం,10 నుండి మధ్యాహ్నం 1 వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి, సంతోషి మాతలకు విశేష పూజలు, కుంకుమార్చన, మంగలహారతి,మంత్రపుష్పం, మహానైవేద్యం,భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శ్రీ ఉమాకేదారీశ్వర భక్త బృందం, స్వామివారి శిష్యబృందం, భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ వార్షికోత్సవం నిర్వహించగా, భక్తులు పెద్దఎత్తున ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ,రాము శర్మ,శ్యామ్ సుందర్ శర్మ,చంద్రశేఖర్ శర్మ,భార్గవ శర్మ, సుమన్ శర్మ,ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శీ నర్సింలు,ఎర్రం రవీందర్,దిమ్మయ్యగారి భూమయ్య,భూషణం, ఇంద్రసేనారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట్ లో విద్యుత్ అంతరాయం



**విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ టౌన్ ఫీడర్ ఎక్స్టెన్షన్ పనుల నేపథ్యంలో ఈ నెల 22న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. 33/11 కెవి శంకరంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్లలో చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లైన్ క్లియరెన్స్ (రాజ) తీసుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని రాజు కోరారు.

## చనిపోయిన కుటుంబనికి గండ్ర వెంకటరమణరెడ్డి

### ఆత్మీయ పరామర్శ..

### అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ..




**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఓనపాకల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, ఆ కుటుంబానికి అండగా నిలబడ్డాడు. మృతి చెందిన బిక్షపతికి ఇద్దరు చిన్న పిల్లలుండగా ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బిక్షపతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీనిచ్చారు. మృతి చెందిన బిక్షపతి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, (మాజీ జెడ్పిటిసి) ములకలపల్లి మాజీ సర్పంచ్ (సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు) చదువు అన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో శ్రీరామ నవమి ఉత్సవాలు

### 26 న ధ్వజస్తంభం వార్షికోత్సవం- మహాసుదర్శన యాగం-

### శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

### 27 న శ్రీ సీతారామ కళ్యాణోత్సవం



**విజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీ రామనవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పురోహితులు చెర్వుపల్లి విశ్వనాథశర్మ తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ అష్టమి 26 గురువారం రోజున పాపన్నపేట గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మహా సుదర్శన యాగం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8.00 గణపతి పూజ, పుణ్యావాచనం, నవగ్రహ వాస్తు ఆరాధన, నుదర్శన హోమం, శ్రీ లక్మి- పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. చైత్ర శుద్ధ నవమి 27 శుక్రవారం రోజున శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు అన్నప్రసాధనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొని కృపకు పాత్రులు కావాలని పురోహితులు చెరువుపల్లి విశ్వనాథ శర్మ విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ విందులో శశిధర్ రెడ్డి



**విజేత,పాపన్నపేట :** ముస్లింల పర్వదినం రంజాన్ సందర్భంగా మెదక్ పట్టణంలోని మైనార్టీ నాయకుడు మెదక్ పట్టణ ఫుడ్ అడ్వైజర్ కమిటీ మాజీ సభ్యుడు మీర్ అజర్ అలీ నివాసంలో వారు ఇచ్చిన విందును మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి స్వీకరించారు. మాజీ కౌన్సిలర్ లల్లు, బాబా, పట్లోళ్ల విశిష్ట రెడ్డి ఎన్నారై తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే జీఎస్సార్





**విజేత,గణపురం:** గణపురం మండలంలోని 58మంది లబ్ధిదారులకు 23,96,000/- రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన భూపాలపల్లి శాసన సభ్యులుగండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంలాంటిదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు,ఇతర అత్యవసర అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని,ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ ఇళ్లు కట్టిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ వార్షికోత్సవం

### ఘనంగా లక్ష పూలతో పుష్పార్చన-కుంకుమార్చన

### ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి శ్రీ.శ్రీ.శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి







**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లిలో కొలువుదీరిన శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ ఆలయ వార్షికోత్సవం శనివారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. పరమహంస పరివ్రాజకచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉమాకేదారీశ్వరి ఆలయంలో స్వామి మదనానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 10 వరకు మంటప ప్రవేశం, పుణ్యాహవచనం,10 నుండి మధ్యాహ్నం 1 వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి, సంతోషి మాతలకు విశేష పూజలు, కుంకుమార్చన, మంగలహారతి,మంత్రపుష్పం, మహానైవేద్యం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శ్రీ ఉమాకేదారీశ్వర భక్త బృందం, స్వామివారి శిష్యబృందం, భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ వార్షికోత్సవం నిర్వహించగా, భక్తులు పెద్దఎత్తున ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ,రాము శర్మ,శ్యామ్ సుందర్ శర్మ, చంద్రశేఖర్ శర్మ,భార్గవ శర్మ, సుమన్ శర్మ,ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శీ నర్సింలు,ఎర్రం రవీందర్,దిమ్మయ్యగారి భూమయ్య,భూషణం, ఇంద్రసేనారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు

### కేఎల్ఆర్ కృషితో గ్రామ అభివృద్ధి : సర్పంచ్ సబిత యుగేందర్ రెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామంలో పది లక్షల రూపాయలతో హైమాక్స్ లైట్స్ వేయించడం జరిగింది, సర్పంచ్ సబిత యుగేందర్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు కె ఎల్ ఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామానికి 10 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు సర్పంచ్, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబితా యోగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్లు ఎర్ర ప్రమీల, ఈ అనిత, ఏ రాజు, డి నరసింహ, సిహెచ్ కృష్ణ, ఏ మానస, ఏం శాంతమ్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ బాల, మలేష్ యాదవ్, ఎం విజయ్, కే అంజయ్య, వై రాము, ఫోన్ ముత్యాలు, ఎం శ్రీశైలం, కే శ్రీశైలం, కే జంగయ్య, ఎం కృష్టి, మహేందర్, ఈ శంకరయ్య, ఏ కృష్ణయ్య, కే కృష్ణ గ్రామ ప్రజలు కే మధుసూదన్ రెడ్డీ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు,

# భారత సైన్యంలో ఆన్ లైన్ నమోదు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం -- నియామక సంవత్సరం 2027 1.భారత సైన్యంలో వివిధ కేటగిరీల్లో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించడానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది.2అ గ్ని వీ ర్ కేటగిరీల్లో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్13 ఫిబ్రవరి 2026న డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.జైన్ ఇండియన్ ఆర్మీ. నైక్.ఇన్ వెబ్‌సైట్‌లో విడుదలైంది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నివాసితుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.ఆ జిల్లాలు:ఆదిలాబాద్,భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్ మరియు యాదాద్రిభువనగిరి.3 నియామకం క్రిందికేటగిరీలలో జరుగుతుంది:అగ్నివీర్ జనరల్ డ్యూటీ,అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్,అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి). అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ఠ వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష ( సిఈఈ )13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐటిఐ,డిప్లొమా,అర్హతలుకలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి.దరఖాస్తులు కేవలం డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. జాయిన్ ఇండియన్ ఆర్మీ.నైక్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 01 ఏప్రిల్ 2026. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష ( సీఈ ఈ ) తాత్కాలికంగా 01 జూన్ 2026 నుండి 15 జూన్ 2026 వరకు నిర్వహించబడుతుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.4 అభ్యర్థులు తాజా సమాచారం కోసం డబ్ల్యు డబ్ల్యు డబ్లు. ఇండియాఆర్మీ.నైక్.ఇన్ వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలి,తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. 5 నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు లేదా మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మధ్యవర్తులు లేదా ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదు.

# లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమీలో ప్రతిష్ఠాత్మక శిక్షణ కార్యక్రమం విజయవంతం








జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ముస్సోరిలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని మసూరీలో ఉన్న లాల్ బహాదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమీ లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజయవంతంగా పూర్తి చేశారు.మార్చి16 నుండి 20, 2026 వరకు నిర్వహించిన "డిజిటల్ రూపాంతరణ కోసం ఏఐ ఛాంపియన్స్ ప్రోగ్రామ్" లో ఆయన పాల్గొని శిక్షణను పూర్తిచేశారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పరిపాలనలో ఆధునిక సాంకేతికతల వినియోగం, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సేవలకు ఉపయోగపడుతుంది. ఈ శిక్షణ ద్వారా డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అవసరమైన నైపుణ్యాలు,పరిజ్ఞానం లభించనున్నాయిమ్. భవిష్యత్తులో జిల్లాలో పరిపాలనను మరింత పారదర్శకంగా,వేగవంతంగా మరియు ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ ఎంతోఉపయోగపడనుంది. ఈ సందర్భంగా అధికారులు రాహుల్ శర్మనుఅభినందించారు. లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ నాలుగు రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కృత్రిమ మేధస్సు (ఏఐ) శిక్షణ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన జిల్లా కలెక్టర్లలలో ఆయన ఒకరు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆధునిక సాంకేతికతలు, ప్రభుత్వ పరిపాలనలో కృత్రిమ మేధస్సు వినియోగం, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలందించడంలో డిజిటల్ పరిజ్ఞానం పాత్ర వంటి ముఖ్యాంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో పరిపాలనను మరింత సమర్థవంతంగానిర్వహించేందుకు, ప్రజలకు త్వరితగతిన మరియు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ ఏఐ శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణ కార్యక్రమానికి తనను ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆధునిక సాంకేతికతలను వినియోగించి ప్రజా సేవలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# 2026-27 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతం- మహాద్భుతం

రైతులకు అండగా ఉండే

పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే.

నూతి సత్యనారాయాణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ,

ఖమ్మం జిల్లా అధ్యక్షులు

కలవకుంట్ల గోపాల్రావు కాంగ్రెస్ పార్టీ, ఖమ్మం

జిల్లా అధికార ప్రతినిధి.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** 2026-27 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అత్యంత అద్భుతంగా ఉందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాల్రావు అన్నారు. తెలంగాణ బడ్జెట్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది అత్యంత ప్రజల, ప్రజాస్వామిక బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లు అని ఆయన తెలిపారు.

సంక్షేమం : 3,769 కోట్లు, విద్యారంగం: 26,674 కోట్లు, వైద్య, ఆరోగ్య రంగం 13,679 వ్యవసాయ, సహకార రంగం 23,179 కోట్లు, బి.సి. సంక్షేమం 12,511 కోట్లు, ఎస్.సి. సంక్షేమం 11,784 కోట్లు, గిరిజన సంక్షేమం 7,937 కోట్లు, మైనారిటీ కోట్లు, గృహ నిర్మాణ రంగం 7,430 కోట్లు, పంచాయితీరాజ్ శాఖ 33,688 కోట్లు, పౌరసరఫరాల శాఖ: 7,366 కోట్లు, శక్తి వనరులు: 21,285 కోట్లు, పురపాలక, పరిపాలన : 17,907 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు: 12,789 కోట్లు, రాజీవ్ యువకాశం : 6,000 కోట్లు, కార్మికశాఖ: 998 కోట్లు, మహిళా శిశుసంక్షేమశాఖ : 3,143 కోట్లు, విద్యుత్శాఖ: 21,285 కోట్లు, పశుసంవర్ధకశాఖ : 1,529 కోట్లు, 11,907 5, 3,490, 875 కోట్లు, చేనేత : 258 కోట్లు, పర్యాటకశాఖ : 1,224 కోట్లు ప్రజా ధనానికి మేము, కాంగ్రెస్ కాపలదారుల పార్టీ అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాల్రావు అన్నారు. గొప్పలకోసం వట్టి మాటలు చెప్పే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని, ప్రజలకు జవాబుదారి తనం వహించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులకు జీవిత భీమా పథకం ద్వారా 1 కోటి 15 లక్షల కుటుంబాలకు కవరేజి ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఆయన తెలిపారు. 5 లక్షల భీమా ఇస్తున్నామని తెలిపారు. ఇంకా పాఠశాల విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ఇస్తుంది. ప్రజా ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇస్తుందన్నారు. ఉద్యోగ ప్రమాద బీమా లకు 12 కోట్లు చేయూత పెన్షన్లకు అదనంగా 2 లక్షల మంజూరు చేశారు అన్నారు.ఈ బడ్జెట్ విద్యారంగంలో రంగంలో వెలుగు లు పసరిస్తాయి అని ఆయన పేర్కొన్నారు ఇంకా ఉద్యోగాలు ఉపాధ్యాయులు పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సేవలు ఇలా అన్ని రంగాలలో అన్ని వర్గాల ప్రజలకు అన్నదండగా ఉండేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట గోపాలరావు అన్నారు.



# బషీరాబాద్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన

సర్పంచ్ వెంకటేష్ మహారాజ్

ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి

సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్





**విజేత తాండూరు :** బషీరాబాద్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు రంజాన్ పర్వదిన సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలో ఈద్గలో నిర్వహించిన రంజాన్ వేడుకలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని, ప్రార్థన చేసి ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొలనని ఆకాంక్షించారు. మతసామరాష్యానికి ప్రతికంగా ఈ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందకమణి వారు పేర్కొన్నారు. బషీరాబాద్ మండలంలో మైల్వార్,ఎక్మాయి జీవన్గి మంతటి, దామర్చేడ్, నవల్గా, కాసిం పూర్ ,వివిధ గ్రామాలలో రంజాన్ పండుగ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో ముస్లిం పెద్దలు ప్రజా ప్రతినిధులకు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రజాక్, పవన్ ఠాకూర్, మునీర్ సిద్ధార్థ మునిర్ నర్సింలు, రాజన్న ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, నరేష్ చౌహాన్ ,ఫయాజ్, కాళీద్, అనూఫ్ , రవి,హైమాద్, సత్తార్ ,సునీల్ ప్రసాద్ ,దన్సింగ్, షేక్ సైబన్ మత పెద్దలు,ముస్లిం పెద్దలు, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయండి



బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈ నెల 23న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డిఆధ్వర్యంలో భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. హామీల అమలులో ఆలస్యం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్నారు.రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, యువతకు స్కూటీలు, ఉద్యోగ అవకాశాలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. లిహామీలు అమలు చేయాలి -- ప్రజలకు న్యాయం చేయాలి! అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# నీలం మధు ముదిరాజ్,కు ఉగాది శు భాకాంక్షలు తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దగుటి మహేందర్





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామానికి చెందిన టీఎంపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్, అలాగే మహేశ్వరం గ్రామ యూత్ ప్రెసిడెంట్ స్వర్ణ గంటి ఆకాష్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల గ్రామంలో సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి ముదిరాజ్, ముద్దుబిడ్డ నీలం మధు,ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు,

# వేప చెట్టు కింద కూర్చున్న మహిళల పైకి దూసుకెళ్లిన కారు

నలుగురి మహిళలకు తీవ్ర గాయాలు.

గాయపడిన మహిళలను వైద్య సహాయార్థం హైదరాబాద్ కు తరలింపు.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని శేరిగూడ వద్ద వేప చెట్టు కింద కూర్చున్న మహిళల మీదికి కారు దూసుకెళ్లిన సంఘటనలో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ వద్ద శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హోండా అమేజ్ కార్ శేరిగూడ వద్ద శ్రీదత్త కళాశాల వైపు వెళ్తూ బండి నడుపుతున్న వ్యక్తి నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ఫోన్ చూసుకుంటూ ఎస్సీ కమ్యూనిటీ హాల్ బిల్డింగ్ వద్ద వేప చెట్టు కింద కూర్చున్న నలుగురు ఆడ వారి మీదకి తన బండి పోనీయగా అలివేలు, పోచమ్మ అనే ఇద్దరికీ రెండు కాళ్ళు ఫ్రాక్చర్ కాగా, లక్ష్మమ్మ, పెంటమ్మ అనే మరొక ఇద్దరికి స్వల్ప గాయాలు అయినవి గాయపడిన వారిని హైదరాబాద్ నగరంలోని కొత్తపేటలో సాయి సంజీవని హాస్పిటల్ కి తరలించడం జరిగింది. వారి ఆరోగ్యం ఇప్పుడు నిలకడగా ఉంది అని వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

# చింతపల్లిలో నిరాహార దీక్ష కరపత్రాల ఆవిష్కరణ



**విజేత, దేవరకొండ :** ఎస్సీ సంక్షేమ పథకాల సాధనకై మార్చి 30న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగ దండోరా నిరాహార దీక్ష కరపత్రాలను శనివారం చింతపల్లి మండలం అంబేద్కర్ చౌరస్తా లో ఆవిష్కరించారు మండల అధ్యక్షుడు సందే ఏసు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రాంజీ సైదులు మాదిగ జిల్లా నాయకులు కొండేటి మధు రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్ మాదిగ రామకృష్ణ కంబాలపల్లి రామకృష్ణ సంధ్య ముత్తయ్య పేర్ల చిన్న మల్లయ్య శంకర్ కంబాలపల్లి గిరి తదితరులు పాల్గొని హక్కుల సాధన కోసం మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు

# శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు!!



**విజేత,శివంపేట :** శివంపేట మండలం లోని వివిధ గ్రామాలలోముస్లిం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా శివంపేటలోని మెదక్ జిల్లా మాజీ కోషన్స్ సభ్యులు మన్సూర్ బాయ్ కి రంజాన్ శుభాకాంక్షలు స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు వంజరికొండలు, మంజరి గౌరీ శంకర్, నాగేష్, పత్రాల త్రినేష్ గౌడ్ మెదక్ జిల్లా మాజి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్సూర్ బాయ్ మాట్లాడుతూ నెల రోజుల ఉపవాసాల ద్వారా పేదల ఆకలి దప్పుల బాధ స్వయంగా తెలుసుకోవాలన్నదే రంజాన్ ఉద్దేశ్యం అన్నారు. ఉన్నంతలో కొద్దిగా పేదలకు దానధర్మాలు చేయాలన్నారు.

## పాములపర్తిలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శనివారం రోజు లైన్ మెన్ భానుతో కలిసి సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,నిరుడి రాజు,కర్ణాకర్ పలువార్డులలో 6నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది.గత రెండు మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలు చెప్పిన వెంటనే వేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కరెంటు సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో ముస్లిం పర్వదినం రంజాన్ పండగ సందర్భంగా జాతీయ మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎండి సైదులు పాషా రంజాన్ పండగ విందుకు మిత్రులను ఆహ్వానించగా వారి మిత్రుని ఆహ్వానానికి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండి రవి హాజరైనారు. ఈ సందర్భంగా ఈ రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసం ప్రార్థనలతో మనశ్శాంతి లభించాలని కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి మౌలా, ఎస్.కె మహబూబ్, ఎండి షబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక శాఖ నూతన అధ్యక్షుడు గా పెయ్యాల రవి

ఉఅధ్యక్షులు కానాపురం రాజు సలేకుల పర్వతాలు



**విజేత మహేశ్వరం :** ఉగాది శుభాకాంక్షలు భవన నిర్మాణం సంఘం,ఎన్నుకోబడిన కమిటీ యొక్క సమయం 2 సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగింది. జోరల శ్రీశైలం, మండల అధ్యక్షుడు,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడుగా పేయ్యల రవి,ఉపాధ్యక్షుడు - కానాపురం రాజు,సలేకుల పర్వతాలు, కోశాధికారి - కానాపురం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి - గదగుట్టి రాములు,కార్యదర్శి - స్వర్ణగంటి కన్నయ్య,ప్రచార కార్యదర్శి - పుట్లగారి లక్ష్మయ్య, ఎండీ ముహమ్మద్, మిద్దింటి బాలరాజ్, కర్రోళ్ల యాదయ్య, పోల్కం లింగం, ఒగ్గు శ్రీను.సలహాదారులుగా మాజీ అధ్యక్షుడు కటికల శంకర్, మాజీ అధ్యక్షుడు స్వర్ణగంటి చంద్రయ్య,ఆశనగారి నరసింహ, పుట్లగారి ప్రకాష్, దానప్పగారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు,

## మరో సారి ఔదార్యం చాటిని డాక్టర్ వెంకటేశ్వరావు

గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనది .

సాటి వారికి సాయం చేయడంలో ఉన్న తృప్తి వర్ణించలేనిది.

నాకు సాధ్యమైనంత మేర సహాయం చేయడంలోనే కొనసాగుతా.

ఘనంగా సన్మానించిన గ్రామ పెద్దలు,కాలనీ వాసులు.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** అంజినాపురం గ్రామం లో ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా మేధర సంఘంకి ఆంప్లిఫేయర్ మరియు సౌండ్ సిస్టంను స్థానిక డాక్టర్ కిన్నెర వెంకటేశ్వ రావు బహుమతి ప్రదానం చేశారు.ఆ మేరకు కాలనీ పెద్దల సమక్షంలో ఈ సౌండ్ సిస్టంని గ్రామ ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు,మాజి సొసైటీ డైరెక్టర్ నల్లగొర్ల క్రిష్ణయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేతినేని చలపతి రావు మాట్లాడుతూ గ్రామం లో ఉన్న మేధర సంఘం కి అడగగానే మైకు సెట్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన దాతల సేవలను మరువలేను అని కొనియాడారు.భవిష్యత్ లో ఇంకా ఆనేక సేవా కార్యక్రమాల్లో ఇదే విధంగా దాతలు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లగొర్ల రాధ,మాజీ సొసైటీ డైరెక్టర్ నల్లగొర్ల. క్రిష్ణయ్య,వీర రామారావు,డాక్టర్, అంకోలు రామ జోగయ్య,అంకోలు శ్రీను,చందా వెంకటేశ్వర్లు,అంకోలు రామరావు,చందా.వీర భద్రరావు,వాసం సత్యం,చందా శ్రీనివాసరావు,మెదరి కులసభ్యులుమరియు గ్రామ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# మైనారిటీల అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి





తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**విజేత తాండూరు :** తాండూరు నియోజకవర్గం లోని రంజాన్ వేడుకలు భక్తి శ్రద్ధగా జరిగాయి. శనివారం తాండూరు పట్టణంలోని రంజాన్ పర్వదినం సందర్భంగా చెన్ గెస్ పూర్ రోడ్డు గల ఈద్గాలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో మరియు ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని, ప్రార్థనలు చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సంధర్భంగా ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియాజేస్తూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, తాండూర్ పట్టణంలో గల ఖబరస్తాన్ లకు, మజీద్ లకు,దర్గాల అభివృద్ధి కోసం దాదాపు 85 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ వేడుకల్లో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, నయీమ్ అప్పు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కర్ణం పురుషోత్తం రావు, ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ లు బంటు వేణు, శ్రీకాంత్, రాము, మల్లేశం, రాజు గౌడ్, బాలకృష్ణ రెడ్డి, జుంటుపల్లి వెంకట్, నాయకులు,బంటు మల్లప్ప, అనిల్, అంకిత్, బిర్కట్ రఘు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు..

# జంగారెడ్డి పల్లి లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పెల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులతో మీసాల బాలస్వామి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు అధ్వర్యంలో జంగారెడ్డి పల్లి గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్యథితులు రావుగాళ్ల బాబు మాదిగ ఎమ్మేస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు ఇతర కులాల పెద్దలతో పలు విషయలు చర్చించిన తర్వాత సమావేశాని ఉద్యేశించి మాట్లాడుతూ గత సమత్సరం14 డిసెంబర్ 2025 నాడు జరిగిన స్థానిక సమస్థల (సర్పంచ్ ,వార్డు సభ్యుల ) ఎన్నికల్లో తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రావడం జరిగింది ఎస్సీ రిజర్వేషన్ స్థానం లో అదే గ్రామానికి చెందిన పసుల మల్లేష్ తండ్రి వెంకట్ రాములు అనే వ్యక్తి బీసీ దాసరి కులానికి చెందిన వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం వల్యదాసరి పేరు మీద ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం దొంగతనంగ తీసుకోవడం జరిగింది ఆ గ్రామంలో దాసరిలు గా వాల కుల వృత్తులల్లో గత కొన్ని దశాబ్దాల కాలంగ కొనసాగుతున్నారు, అయినా దళితుల రిజర్వేషన్ ల ను దోపిడీ చెయడానికి ఎస్సీ గా రూపు మార్చుకొని ప్రభుత్వని మోసం చేసిన ద్రోహులను గుర్తించి ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికెట్ ను రద్దు చేసి యావత్ దళితులకు న్యాయం చేయలని కోరారు, దాసరి లకు దళితులకు ఎటువంటి ససంబందాలు లేవు ఏ విషయంలో కూడా సమానత్వం లేదు కులం పేరుతో ఎటువంటి అవమానాలు కూడా ఏదురుకోలేదు కావున దళితుల కు అన్యాయం చేసిన వారిని గుర్తించి వారి కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని మండల తహసిల్దారు , ఆర్డిఓ ,డిస్ట్రిక్ట్ కలెక్టర్ , కు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎన్నేడ్ల చంద్రారెడ్డి ఎన్నేడ్ల నరసింహారెడ్డి, తిరుమణి రామస్వామి గౌడ్, తిరుమణి శ్రీనివాస్ గౌడ్, సప్పిడి సత్తయ్య సప్పిడి రమేష్ కల్వకోలు శ్రీనివాసులు వనపర్తి వెంకటేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు పోతుగంటి కృష్ణ మాదిగ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి, తుడుం కిరణ్ మదిగ జిల్లా ఉపాధ్యక్షులు , పోతుగంటి శ్రీకాంత్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి , దర్వుల రామచంద్రయ్య మాదిగ జిల్లా నాయకులు , మీసాల రాములు ఉపాధ్యక్షుడుమీసాల మహేష్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెస్ ఎఫ్ శివ మీసాలమీసాల శివ,మీసాల ప్రదీప్రధాన కార్యదర్శి మీసాల పరమేష్లికార్యదర్శి మీసాల కృష్ణమీసాల బక్కయ్య మీసాల మైసయ్య సిరసనగండ్ల గిరి మాల సిరసనగండ్ల కృష్ణయ్య మాల సిరసనగండ్ల చెన్నయ్య మాల, తదితరులు పాల్గొన్నారు

# మంగోల్ నుండి భద్రాచలానికి గోటి తలంబ్రాలు



కలశాలతో గోటి తలంబ్రాల ఊరేగింపు

రామకోటి రామరాజు సేవలు అమోఘం: సర్పంచ్ కర్ణాకర్

**విజేత గజ్వేల్ :** భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష శనివారం నాడు సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలో గోటి తలంబ్రాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు కలశాలలో నింపి రామనామ స్మరణ చేసుకుంటూ గ్రామ పురవీధుల గుండా కాషాయ జెండాలు, కలశాలతో భారీ ర్యాలీతో హనుమాన్ దేవాలయానికి చేరుకొని వడ్లను ఓలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తున్నామని రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ డి. కర్ణాకర్ మాట్లాడుతూ ఇక్కడి నుండి భద్రాచలానికి గోటి తలంబ్రాలు తీసుకెళ్లడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అన్నారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా,మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ కమిటి కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ డి. కర్ణాకర్, ఉప సర్పంచ్ లగిశెట్టి రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నర్సింహారెడ్డి, బాల్ రాజ్, కనకయ్య, కర్ణాకర్ గౌడ్, వెంకటేశం, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# గంగా జమూన తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక...



మాజీ కోఆప్షన్ మెంబెర్ మొహమ్మద్ బషీర్ ఖురైషి

రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అమీన్‌పూర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ బషీర్ ఖురైషి అన్నారు.





**అమీన్‌పూర్.. విజేత :** రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం కృష్ణారెడ్డి పెట్ ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో బషీర్ ఖురైషి పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రార్థనలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది తరలివచ్చి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బషీర్ అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.రంజాన్ పండుగ లౌకికవాదానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' బషీర్ ఖురేషి చెప్పారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని,ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

**ముస్లింలకు ఐలాపూర్ మాణిక్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు...**

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉపవాస దీక్ష ఆచరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నమాజ్ ఆచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని అన్నారు.మసీదులు,ఈద్గాల అభివృద్ధికి,మరమ్మతులకు కెసిఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు దుస్తుల పంపిణీలతోపాటు ఇఫ్తార్ విందులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. వారితోపాటు మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ ఫహీం,, ఖమర్ అంజద్, మోయిన్, షేక్ సలీం, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో రంజాన్ పండగ ఆనందాన్ని పంచుకున్న నాయకులు





**విజేత తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రంలో రంజాన్ పవిత్ర పండగ సందర్భంగా ఉప సర్పంచ్ రజాక్ మరియు ముస్లిం సోదరులకు శనివారం పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా బషీరాబాద్ గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ మరియు వివిధ పార్టీ నాయకులు వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, ముస్లిం సోదరుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి ప్రతీక అని, బషీరాబాద్ లోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.ముస్లిం సోదరులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లూరు ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ రజాక్ కు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సునీల్ ప్రసాద్, క్యాద్గిరా ఎంపిటిసి నాగేంద్రయ్యపవన్ ఠాకూర్, మునీర్ సిద్దార్థ మునిర్ నర్సింలు, రాజన్న ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, నరేష్ చౌహన్ ,ఫయాజ్, కాళీద్, అనూఫ్ , రవి,హైమాద్, సత్తార్ ,సునీల్ ప్రసాద్ ,దన్సింగ్, షేక్ సైబన్ మత పెద్దలు,ముస్లిం పెద్దలు, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో రైతు ఉత్సవాలు

2,650 మంది రైతులకు 53 బస్సులు -- నర్మెట్టలో ఏర్పాట్లు





**విజేత మెదక్ :** మెదక్ జిల్లా నుంచి ప్రజాపాలన రైతు ఉత్సవాలకు రైతుల తరలింపు వేగంగా కొనసాగుతోంది. జిల్లాలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మార్చి 20న 10 మండలాలకు చెందిన 500 మంది రైతులు, మార్చి 21న మరో 10 మండలాలకు చెందిన 500 మంది రైతులు ఇప్పటికే ఉత్సవాల్లో పాల్గొన్నారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకుంటున్నారు. అదేవిధంగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శన స్టాళ్లను సందర్శిస్తూ నూతన వ్యవసాయ పద్ధతులపై సమాచారం సేకరిస్తున్నారు. నేడు ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రిఫైనరీ శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు భారీ సంఖ్యలో రైతులను తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## పెద్ద పేగులో ఉండే వ్యర్థాలను సులభంగా ఇలా బయటకు పంపండి.. ఈ ఆహారాలను రోజూ తీసుకోండి..



మనం తినే ఆహారాలు లేదా తాగే ద్రవాలు ఏవైనా సరే ముందుగా జీర్ణాశయంలో జీర్ణం అవుతాయి. అనంతరం అక్కడి నుంచి ఆహారం చిన్న పేగులకు చేరుతుంది. చిన్న పేగుల్లో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకుంటుంది. అక్కడ పోషకాలు పోగా మిగిలిన ఆహారం మలంగా మారుతుంది. అనంతరం అక్కడి నుంచి ఆ మలం పెద్ద పేగు ద్వారా బయటకు వస్తుంది. ఇలా జీర్ణ వ్యవస్థ పనిచేస్తుంది. అయితే ఆహార వ్యర్థాలను బయటకు పంపే పెద్ద పేగు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. అందులో ఎలాంటి వ్యర్థాలు పేరుకుపోకూడదు. అలా పేరుకుపోతే మనకు అనేక వ్యాధులు వస్తాయి. పెద్ద పేగులో వ్యర్థాలు పేరుకుపోతే శరీరం విష తుల్యంగా మారుతుంది. దీంతో అనేక రోగాల బారిన పడాల్సి వస్తుంది. కనుక పెద్ద పేగును ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను పలు ఆహారాలు మనకు ఎంతో దోహదం చేస్తాయి. వాటిని రోజూ తీసుకుంటే పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**ఫైబర్..**

పెద్ద పేగు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉండాలంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఫైబర్ వల్ల మలం గట్టిగా మారకుండా ఉంటుంది. దీంతో అది పెద్ద పేగు నుంచి సులభంగా బయటకు వస్తుంది. కనుక పెద్ద పేగు ఆరోగ్యం కోసం ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ మనకు తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు ఓట్స్, పప్పు దినుసులు, శనగలు, బార్లీ వంటి ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తీసుకోవాలి. బ్రౌన్ రైస్, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలను తింటున్నా కూడా ఫైబర్‌ను పొందవచ్చు. అలాగే ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకుంటుంటే పెద్ద పేగుకు ఎంతో మేలు జరుగుతుంది. పెరుగు, మజ్జిగ, పులియ బెట్టిన ఆహారాలు, పాలు ఈ జాబితాకు చెందుతాయి. కనుక వీటిని తీసుకుంటుంటే పెద్ద పేగు ఆరోగ్యంగా ఉంటుంది.

**నీళ్లు..**

ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు లేకుండా చేస్తుంది. ముఖ్యంగా పెద్ద పేగులో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీని వల్ల పెద్ద పేగు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పెద్ద పేగు శుభ్రంగా ఉండాలంటే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. నీళ్లను తగినంతగా తాగకపోతే పెద్ద పేగులో వ్యర్థాలు అలాగే ఉండి అవి పేరుకుపోతాయి. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. కనుక నీళ్లను తగినంత మోతాదులో తాగాల్సి ఉంటుంది. పుచ్చకాయలు, తర్బూజాలు, కీరదోస, స్ట్రాబెర్రీలు వంటి పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వీటి వల్ల పెద్ద పేగు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది.

**సూప్‌లు..**

తరచూ వివిధ రకాల సూప్‌లను ఆహారంలో భాగం చేసుకున్నా మేలు జరుగుతుంది. సూప్‌లను సేవిస్తుంటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ రెండు పూటలా భోజనానికి ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవించాలి. ఇది కూడా జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పొట్ట, పేగుల్లో ఉండే వాపులను తగ్గిస్తుంది. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. భోజనం చేసిన తరువాత సోంపు గింజలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఇవి ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పెద్ద పేగు శుభ్రమయ్యేలా చేస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే పెద్ద పేగును శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

## 200 ఆహారోత్పత్తులపై టారిఫ్ ఉపసంహరణ

ప్రజాగ్రహంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం

భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనకరం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లపై యూటర్న్ తీసుకున్నారు. కిరాణా సరుకుల ధరలు పెరిగిపోతుండటంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతున్న నేపథ్యంలో ట్రంప్ వెనుకంజ వేశారు. కాఫీ, టీ, మసాలా దినుసులు, బీఫ్, అరటిపండ్లు, నారింజ రసం సహా 200కుపైగా ఆహారోత్పత్తులపై టారిఫ్‌లను ఉపసంహరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీ, న్యూయార్క్ సిటీల్లో జరిగిన స్థానిక ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలవడంతో ట్రంప్ రూటు మార్చారు. ఆయన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకర్లతో మాట్లాడుతూ, దిగువ, మధ్య స్థాయి ఆదాయాలు గల వారికి వచ్చే సంవత్సరం నుంచి 2,000 డాలర్లు చెల్లిస్తామన్నారు. టారిఫ్‌ల నుంచి వచ్చే ఆదాయంతోనే ఈ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. టారిఫ్‌ల వల్ల ప్రజలకు డివిడెండ్ ఇవ్వడానికి అవకాశం వచ్చిందని, అదే సమయంలో అప్పులను కూడా తగ్గిస్తామని చెప్పారు. ట్రంప్ నిర్ణయాన్ని భారతీయ ఎగుమతిదారులు స్వాగతిస్తున్నారు.

# మోదీ మౌనం వెనుక మర్మమేమిటి?




'ఇకమీదట భారత్‌లో ఉగ్రదాడి జరిగితే దానిని యుద్ధంగానే పరిగణిస్తాం' అని ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. ఉగ్రదాడి జరిగిన మరుక్షణమే పాక్‌పై భారత్ యుద్ధభేరి మోగిస్తుందని కూడా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ భవిష్యత్తులోనూ కొనసాగుతుందని కూడా దేశ ప్రజలకు అభయమిచ్చారు. కానీ, ఆరు నెలలు కూడా గడవకముందే దేశంలో మరో ఉగ్రదాడి జరిగింది. అది కూడా దేశ రాజధాని ఢిల్లీలో, కేంద్ర ప్రభుత్వ పరిపాలనా సౌధాలకు కూతవేటు దూరంలో, పంద్రాగస్టు సందర్భంగా ప్రధాని మోదీ సందేశమిచ్చే ఎర్రకోటకు అతి సమీపంలో%ౌ% ఈ దాడి జరగడం బీజేపీ సర్కార్ వైఫల్యానికి నిదర్శనం. కాంగ్రెస్ పాలనలో మన దేశంలో ఉగ్రదాడులు ఎక్కువగా జరిగేవి. ముంబై 26/11 ఉగ్రదాడిని చూసి ప్రపంచమే కలవరపడింది. మన హైదరాబాద్‌లోనూ గోకుల్‌చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లలో బాంబు పేలుళ్లు సంభవించాయి. హస్తం పాలన లో వేళ్లూనుకుపోయిన అవినీతి, శాంతిభద్రతల సమస్యను 2014 ఎన్నికల ప్రచారాంశంగా వాడుకున్న మోదీ.. తాము అధికారంలోకి వస్తే ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేస్తామని హామీ ఇచ్చారు. కానీ, మోదీ సర్కార్ కొలువయ్యాక దేశంలో ఉగ్రదాడులు ఇంకా ఎక్కువయ్యాయి. 2014 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 68 ఉగ్రదాడులు జరగడం పరిస్థితికి అద్దం పడుతున్నది. ఈ పదకొండేండ్లలో గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, పుల్వామా, పాంపోర్, ఉరి, రియాసీ, పహల్గాం, తాజాగా ఎర్రకోట వద్ద భారీ ఉగ్రదాడులు జరిగాయి. ఈ దాడుల్లో సుమారు 360 మంది సైనికు లు, 230 మంది పౌరులు మృతిచెందడం బాధాకరం.

కాంగ్రెస్ హయాంలో సామాన్య ప్రజలు ఎక్కువగా చనిపోగా, బీజేపీ పాలనలో మాత్రం జవాన్లు అమరులవుతుండటం అనుమానాలకు తావిస్తున్నది. సైనికుల తరలింపు కోసం హెలికాప్టర్లను పంపించాలని తాను కోరినా కేంద్రం పట్టించుకోలేదని పుల్వామా దాడి సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సత్యపాల్ మాలిక్ ఆరోపించడం ఈ అనుమానాలను బలపరుస్తున్నది. జవాన్లపై దాడులు జరుగుతాయని తెలిసినా, ఉద్దేశపూర్వకంగానే వారిని బలిచేశారా? అన్న అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. యూపీఏ పాలనలో దేశంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు నాటి పాలకపక్షం కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యేది. శాంతిభద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ విఫలమైందని సర్వత్రా విమర్శలు వచ్చేవి. కానీ, మోదీ పాలనలో పదుల సంఖ్యలో ఉగ్రదాడులు జరుగుతున్నా ఈ విధమైన విమర్శలు ఎక్కువగా కానరావడం లేదు. మోదీ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే దాడులు జరుగుతున్నాయనే ప్రచారం జరగకుండాబీ దేశభక్తి, జాతీయవాదం అంటూ బీజేపీ మేనేజ్ చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతుండటం శోచనీయం. దేశంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఏదో ఒక ప్రాంతంలో ఉగ్రదాడి జరుగుతున్నదనే తీవ్ర ఆరోపణ కూడా ఉన్నది. 2016 జనవరిలో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రవాదులు దాడికి తెగబడగా, 8 మంది జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత ఏప్రిల్- మే నెలల్లో అసోం, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా 2016 సెప్టెంబర్ 18న పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ సర్జికల్ స్ట్రైక్ చేసింది. ఆ తర్వాత 2017 ఫిబ్రవరి- మార్చి నెలల్లో యూపీ, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. 2017 జూలైలో అమర్‌నాథ్ యాత్రికులపై ఉగ్రదాడి జరగగా, అదే ఏడాది నవంబర్- డిసెంబర్ నెలల్లో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఇక 2019 ఫిబ్రవరిలో జరిగిన పుల్వామా ఘాతుకం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఫిబ్రవరి 26న భారత సేనలు బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ చేయగా, ఆ తర్వాత ఏప్రిల్- మే నెలల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం విదితమే. ఉగ్రదాడి జరగడం, దాని తర్వాత మూణ్నాలుగు నెలలకే ఎన్నికలు రావ డం, అత్యధిక చోట్ల బీజేపీ గెలుపొందడం మధ్య ఉన్న సంబంధం స్పష్టంగా తెలియనప్పటికీ, ఎన్నికల సమయంలో ఉగ్రదాడులు జరిగి, ప్రజా సమస్యలు పక్కదారి పట్టడంతో బీజేపీ లబ్ధి పొందుతున్నదనేది మాత్రం సుస్పష్టం.

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఈ దారుణం పట్ల దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసినట్టు ప్రకటించింది. ఇరువైపులా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది పాక్-భారత్ యుద్ధంగా మారింది. ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఇక పాక్‌ను తుడిచిపెట్టేస్తామని, పీవోకేను స్వాధీనం చేసుకుంటామని, దాయాదిని నామరూపాల్లేకుండా చేస్తామని బీజేపీ పాలకులు ప్రగల్భాలు పలికారు. కానీ, రెండు రోజులయ్యాక అటునుంచి వచ్చే డ్రోన్ల ను కూల్చుడు తప్ప, ఇటు నుంచి ఒక్క తూటా పేల్చకుండా ఆర్మీ చేతులను కట్టేశారు. ఆర్మీకే తెలియకుం డా, అటువైపు నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాకుండానే, అమెరికా అధ్యక్షుడి ఒత్తిడికి లొంగిపోయి కాల్పుల విరమణకు బీజేపీ సర్కార్ అంగీకరించింది. పైగా దాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే, పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రపంచానికి నిరూపించి, దోషిగా నిలబెట్టడంలో మోదీ సర్కార్ విఫలమైంది. అంతేకాదు, ఉగ్రవాదంపై పోరును బీజేపీ పాలకులు అత్యుత్సాహంతో ఒక వర్గానికి వ్యతిరేక పోరుగా మార్చడంతో అంతర్జాతీయంగా భారత్ ఒంటరైపోయింది. ఈ కారణంగానే చైనా, తుర్కియే, అజర్‌బైజాన్ లాంటి దేశాలు పాక్‌కు ప్రత్యక్షంగా మద్దతు తెలపగా, అరబ్ దేశాలు పరోక్షంగా మద్దతిచ్చి, అమెరికా సహకారంతో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం వచ్చేలా చేశా యి. టారిఫ్‌ల పేరిట బెదిరించి ఇరుదేశాలను లొంగదీసుకున్నానని పదే పదే చెప్పిన ట్రంప్.. ప్రధాని మోదీని మరింత ఇరుకున పెట్టేశారు.

ఈ క్రమంలో తాజాగా ఢిల్లీలో ఉగ్రదాడి జరిగినా మోదీ సర్కార్ కిక్కురుమనడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు నాడు సీఎం గా ఉన్న మోదీ అప్పటి మన్మోహన్ సర్కార్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సరిహద్దుల్లో ఉన్న అనేక రాష్ట్రాలు కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయనిబీ త్రివిధ దళాలు కేంద్రం చేతుల్లోనే ఉన్నాయని, అయినా ఉగ్రవాదులు దేశంలోకి ఎలా చొరబడుతున్నారని, దాడులు ఎలా చేస్తున్నారని మోదీ నాడు ప్రశ్నించారు. మరి నేడు సరిహద్దుల్లోని రాష్ట్రాల్లో ఎవరి పాలన నడుస్తున్నది? త్రివిధ దళాలు ఇప్పుడు మోదీ చేతుల్లో లేవా? కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నది మోదీ సర్కార్ కాదా? అలాంటప్పుడు ఉగ్రవాదులు దేశంలోకి ఎలా చొరబడుతున్నారు? దేశ రాజధానిలో ఎలా దాడులు చేయగలుగుతున్నారు? ఇది మోదీ సర్కార్ వైఫల్యం కాదా? ఎర్రకోట వద్ద ఉగ్రదాడి జరిగాక రెండు రోజుల వరకు ఉగ్రదాడా, కాదా? అన్నది స్పష్టం చేసేందుకు కూడా మోదీ సర్కార్ సాహసించలేదు. 48 గంటలు గడిచాక జైషే మహమ్మద్ పని అంటూ చావుకబురు చల్లగా చెప్పింది. అయితే, మరోసారి దేశంలో ఉగ్రదాడి జరిగితే యుద్ధానికి ఆహ్వానంగానే పరిగణిస్తామని చెప్పిన మోదీ ఇప్పుడు కనీసం దానిపై నోరు విప్పడం లేదు. అంటే ఈ ఉగ్రదాడిలో పాక్ ప్రమేయం లేదని మోదీ చెప్తున్నారా? లేదా పాక్ ప్రమేయం ఉందని తెలిసినా, దాని వెనుక ఉన్న అమెరికా, చైనాలకు జడిసి నోరుమెదపడం లేదా? అసలు పాక్ ప్రమేయం లేకుండా భారత్‌లో ఉగ్రదాడి జరిగే ఆస్కారం ఉందా? ఇంకా కొనసాగుతుందని చెప్పిన ఆపరేషన్ సిందూర్ ఏమైంది? పాక్ కేంద్రంగా పనిచేసే జైషే మహమ్మద్ హస్తం ఉందని భద్రతా దళాలు ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వెనుక ఉన్న మర్మమేమిటన్నది తెలియాల్సి ఉన్నది.

# తొలి తెలంగాణ ఉద్యమ నేత



ఐదు దశాబ్దాల కిందట అనంతుల మదన్‌మోహన్ ఆధ్వర్యంలో జరిగిన తొలి దశ ఉద్యమం గురించి నేటి తరానికి తెలియకపోవచ్చు. తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1968-69లో ఆయన తొలి తెలంగాణ ఉద్యమాన్ని పరుగులు పెట్టించారనే విషయాన్ని నేటి యువత తెలుసుకోవాలి. మదన్ మోహన్ జయంతి సందర్భంగా ఆయన సేవలను తెలంగాణ గడ్డ స్మరించుకోవాలి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాకకు చెందిన అనంతుల మదన్ మోహన్ 1932, నవంబర్ 16న జన్మించారు. మదన్ మోహన్ తండ్రి చక్రపాణి నిజాం హయాంలో కరీంనగర్ జిల్లాలో నాయబ్ తహశీల్దార్‌గా (డిప్యూటీ ఎమ్మార్వో) పనిచేశారు. కొండపాకలో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన మదన్ మోహన్, వరంగల్‌లో మెట్రిక్యులేషన్, హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీ, ఓయూలో ఎల్ఎల్‌బీ పూర్తిచేశారు. 1955-1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలయ్యేసరికి హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ సమకాలీన రాజకీయాలను అధ్యయనం చేస్తుండేవారు. అయితే, 1956 నవంబర్ 1న నాటి నెహ్రూ ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్‌ను ఆంధ్ర రాష్ట్రంలో కలిపింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచీ తెలంగాణకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు నాటి సీమాంధ్ర పాలకులు. తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవడంతో తెలంగాణలో ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మేధావులు, యువకులు, సామాజిక కార్యకర్తల నేతృత్వంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) ఏర్పడింది. యువకుడు, విద్యావంతుడు, మేధావి, న్యాయవాది అయిన అనంతుల మదన్ మోహన్ టీపీఎస్‌కు వ్యవస్థాపక అధ్యక్షుడయ్యారు. ఏప్రిల్ 5న సికింద్రాబాద్‌లో రాష్ట్ర సమైక్యతను కోరుకుంటూనే తెలంగాణకు రక్షణ ఇవ్వాలని బహిరంగసభ నడిపిన కమ్యూనిస్టులకు, తెలంగాణవాదులకు (టీపీఎస్) మధ్య గొడవ జరిగింది. మదన్‌మోహన్‌తోపాటు నాటి విద్యార్థి జేఏసీ ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణవాదుల అరెస్టుకు నిరసనగా ఏప్రిల్ 11న హైదరాబాద్‌లో సామూహిక సత్యాగ్రహం జరిగింది. మరోవైపు శాసనసభ్యుడిగా చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదని, ఆయన ఆర్నెళ్ల పాటు పోటీ చేయకూడదని 1968 ఏప్రిల్ 26న హైకోర్టు తీర్పు ఇచ్చింది. అప్పటికే మదన్‌మోహన్ అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమం సమర్థంగా నడుస్తున్నది. కానీ, ఆ ఉద్యమానికి చెన్నారెడ్డి నాయకత్వం వహించాలన్న ఒక వర్గం కుట్రల ఫలితంగా మదన్ మోహన్ టీపీఎస్ పగ్గాలను వదులుకున్నారు. 1969లో టీపీఎస్ నేతృత్వంలో ఉద్యమం ఉధృతం కాగా, పోలీసుల కాల్పుల్లో 369 మంది విద్యార్థులు చనిపోయారు. దీంతో ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఆ తర్వాత 1970లో జరిగిన ఉప ఎన్నికల్లో సిద్దిపేట నుంచి మదన్‌మోహన్ 20 వేల మెజారిటీతో, ఖైరతాబాద్ నుంచి నాగం కృష్ణారావు 15 వేల మెజారిటీతో గెలిచారు. ప్రత్యేక రాష్ట్రం సాధించగలమనే నమ్మకాన్ని టీపీఎస్‌కు ఈ విజయం అందించింది. ఆ తర్వాత మదన్‌మోహన్ 1971 నుంచి 1985 వరకు వరుస గా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, భవనం వెంకట్రామ్, టి.అం జయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిల హయాంలో మద న్ మోహన్ వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించా రు.

మదన్ మోహన్ ఉన్నత సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్‌లో జేఎన్‌టీయూ స్థాపితమైంది. ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న కాలంలోనే ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పీహెచ్‌సీలు) ఏర్పడ్డాయి. అంతేకాదు, దాదాపు 10 నుంచి 12 వేల మందికి ఆయన వివిధ శాఖల్లో కొలువులు ఇప్పించారు. సిద్దిపేటలో 220 కేవీ సబ్‌స్టేషన్, టీవీ రిలే స్టేష న్, నెహ్రూ యువ కేంద్రాలు, మిల్క్ చిల్లీ సెంటర్, ఇందిరా మహిళా డిగ్రీ కాలేజీలను ఆయన ఏర్పాటు చేశారని సిద్దిపేట ప్రాంతవాసులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు. కొండాపూర్ పీహెచ్‌సీకి తన తండ్రి స్మారకంగా రెండెకరాల భూమిని ఆయన విరాళంగా ఇచ్చా రు. 1990లో ఏపీ పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ గా, 1989లో పీసీసీ జనరల్ సెక్రెటరీగా, ఏఐసీసీ మెంబర్‌గా (శాశ్వత ఆహ్వానితుడిగా) సేవలందించా రు. 1994లో చివరిసారిగా ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 1998లో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జిగా పనిచేశారు. రాజకీయాల్లో ఉన్నత విలువలు పాటించిన మదన్‌మోహన్ 2004, నవంబర్ 1న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఒక మహోజ్వల ఘట్టం. ఆ పోరాటంలో 369 మంది యువకులు, తొలి తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీల నాయకుడైన మదన్ మోహన్ నిత్య స్మరణీయులు. నాడు ఉద్యమాన్ని నడిపించిన నేతలు, యువకులు, విద్యార్థులే ఆ తర్వాతి కాలంలో దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారు. ఆ పోరాటం భవిష్యత్తు కొనసాగింపునకు, స్వరాష్ట్ర కల సాకారమయ్యేందుకు భూమికగా నిలిచింది. అది విస్మృత చరిత్ర కాదు. ఆ చరిత్రను నేడు మనందరం మననం చేసుకోవాలి. (మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు చేతుల మీదుగా తొలి తెలంగాణ ఉద్యమ నేత మదన్ మోహన్ విగ్రహావిష్కరణ నేడు జరుగుతున్న సందర్భంగా..)

## చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారా..? అయితే ఈ నిజం తెలిస్తే ఇకపై అలా చేయరు..!



ప్రస్తుతం నడుస్తున్నది అంతా ఫాస్ట్ యుగంగా మారింది. ప్రజలు అన్నింట్లోనూ వేగాన్ని కోరుకుంటున్నారు. తమ పనులు వేగంగా జరగాలని ఆశిస్తున్నారు. అందులో భాగంగానే ఆహారం విషయంలోనూ వారు ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్ ను తీసుకుంటున్నారు. సమయం ఉండడం లేదని లేదా వంట చేయలేదని చాలా మంది బయటకు వెళ్లి ఫాస్ట్ ఫుడ్స్‌ను లాగించేస్తున్నారు. ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడుల్స్ వంటి చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను తినడం ఎక్కువైపోయింది. అయితే ఈ ఫుడ్స్‌ను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. శరీరానికి కలిగే హాని ఏమీ ఉండదు. కానీ చాలా మంది ఫాస్ట్ ఫుడ్స్‌ను తరచూ తింటున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా హాని చేస్తుందని, అనేక వ్యాధులను, అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్‌ను తరచూ తినే వారు జాగ్రత్తగా ఉండాలని వారు సూచిస్తున్నారు.

**తీవ్రంగా హాని చేసే అజినొమోటో..**

ప్రస్తుతం మనకు బయట ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ చాలా ఎక్కువగా అందుబాటులో ఉంటోంది. రహదారుల పక్కన చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఎక్కువగా వెలుస్తున్నాయి. వాటిల్లో అనేక రకాల ఫాస్ట్ ఫుడ్స్ ను విక్రయిస్తున్నారు. ఆ ఫుడ్స్ అన్నీ ఎంతో రుచిగా ఉంటాయి. వాటిని వండేటప్పుడు వచ్చే వాసనకే చాలా మంది ఫిదా అవుతుంటారు. దీంతో వారు ఆ ఫుడ్స్‌ను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఫాస్ట్ ఫుడ్స్ వాసన చూస్తేనే కొందరికి నోట్లో నీళ్లూరతాయి. అయితే ఫాస్ట్ ఫుడ్స్ ను తరచూ తినడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. ఫాస్ట్ ఫుడ్ లో అజినొమోటో కలుపుతారు. అందువల్లే ఆ ఫుడ్స్‌కు అంతటి టేస్ట్ వస్తుంది. వాస్తవానికి దీన్ని ఆహారాల్లో వాడకూడదని ఎప్పుడో నిషేధం విధించారు. కానీ ఈ రూల్‌ను చాలా మంది పాటించడం లేదు. విచ్చల విడిగా అజినొమోటోను వాడుతున్నారు. ఇది మన ఆరోగ్యానికి తీవ్రంగా హాని చేస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అధిక మొత్తంలో సోడియం..**

అజినొమోటోనే మోనో సోడియం గ్లూటమేట్ అని లేదా ఎంఎస్‌జీ లేదా టేస్టింగ్ సాల్ట్ అని రకరకాల పేర్లతో పిలుస్తారు. దీన్ని వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఇది ప్రమాదకరమైన రసాయనం అని, దీన్ని తీసుకోవడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అజినొమోటోలో 12.3 శాతం వరకు సోడియం ఉంటుంది. 21.1 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం, 0.4 మిల్లీగ్రాముల మేర ఐరన్ ఉంటాయి. అయితే సోడియం అధికంగా ఉంటుంది కనుక అజినొమోటో ఆరోగ్యకరమైనది కాదు. ఇది మన శరీరంలో చేరినప్పుడు అనారోగ్య సమస్యలను కలగజేస్తుంది. మనకు వ్యాధులు వచ్చేలా చేస్తుంది.

**అనేక అనారోగ్య సమస్యలు..**

అజినొమోటోను అధికంగా తీసుకుంటే శరీరంలో సోడియం ఎక్కువగా చేరుతుంది. ఇది కిడ్నీలపై భారం పెంచుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాగే సోడియం వల్ల రక్త నాళాలపై ఒత్తిడి పడుతుంది. దీంతో బీపీ పెరుగుతుంది. హైబీపీకి ఇది దారి తీస్తుంది. గుండె పనితీరు మందగిస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఉంటాయి. అజినొమోటో వల్ల శరీరంలో సోడియం అధికమై చెమట అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో చెమట పట్టినప్పుడు శరీరం దుర్వాసన వస్తుంది. అలాగే అలసట, డీహైడ్రేషన్, కీళ్లు, కండరాల నొప్పులు, జీర్ణాశయంలో మంట, గ్యాస్, అసిడిటీ, బీపీ, తలనొప్పి, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. ఇలా అజినొమోటో మనకు ఎంతో కీడు చేస్తుంది. కనుక అది ఉండే ఫాస్ట్ ఫుడ్స్‌ను అతిగా తినడం తగ్గించాలి. లేదంటే అనవసరంగా రోగాల బారిన పడాల్సి ఉంటుంది.

# గూగుల్‌లో ఈ 4 సెర్చ్ చేశారో ఇక జైలే.. కాపాడటానికి కోర్టులు కూడా సాయపడవ్




గూగుల్‌లో కొన్ని విషయాలు సెర్చ్ చేయడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. బాంబుల తయారీ పద్ధతులు, చైల్డ్ అడల్ట్ కంటెంట్, పైరేటెడ్ సినిమాలు డౌన్‌లోడ్ చేయడం, హ్యాకింగ్ విధానాలు వంటివి వెతికితే సైబర్ క్రైమ్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. మీ ఫోన్ మీదే అయినా, గూగుల్ సెర్చ్ హిస్టరీ మీది కాదు. ఈ సెర్చ్‌లు మిమ్మల్ని జైలుకు పంపగలవు. గూగుల్‌లో సెర్చ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, కొన్ని రకాల సెర్చ్‌లు మిమ్మల్ని నేరుగా జైలుకు పంపగలవని హైకోర్ట్ అడ్వకేట్ హెచ్చరించారు. సైబర్ నేరాల విభాగం నిరంతరం ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా ఉంచుతుందని, మీ ఫోన్ మీదే అయినా, గూగుల్ మీదని భావించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయని, వ్యక్తిగత స్వేచ్ఛ ముసుగులో చేసే కొన్ని ఆన్‌లైన్ చర్యలు చట్టపరమైన చిక్కులకు దారితీస్తాయని ఆయన వివరించారు.

గూగుల్‌లో సెర్చ్ చేయకూడని నాలుగు ముఖ్యమైన అంశాలను వివరించారు:

1. బాంబుల తయారీ విధానం:

బాంబులను ఎలా తయారు చేయాలి, వాటి కోసం ఏ రసాయనాలను(సల్ఫర్, అల్యూమినియం, అమ్మోనియం నైట్రేట్ వంటివి) వాడాలి, వాటిని ఎలా ప్రయోగించాలి వంటి విషయాలను గూగుల్‌లో సెర్చ్ చేస్తే మీరు వెంటనే పోలీసుల దృష్టిలో పడతారు. మీ మొబైల్ సెర్చ్ హిస్టరీని మీరు డిలీట్ చేసినా, గూగుల్ హిస్టరీలో అది నమోదై ఉంటుంది. ఇలాంటి సెర్చ్‌లు దేశ భద్రతకు ముప్పు కలిగించేవిగా పరిగణిస్తారు. తక్షణ అరెస్టుకు దారితీస్తాయి. బెయిల్ కూడా లభించని నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యే అవకాశం ఉంది.

2. చైల్డ్ అశ్లీల చిత్రాలు:

చిన్నపిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలు లేదా వీడియోలను సెర్చ్ చేయడం, చూడటం, డౌన్‌లోడ్ చేయడం లేదా ఫార్వార్డ్ చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి కంటెంట్‌ను మీ మొబైల్‌లో చూస్తున్నారని తెలిస్తే, పోలీసులు ఏ స్థితిలో ఉన్నారని చూడకుండా వచ్చి అరెస్ట్ చేస్తారు. పోక్సో(రాజురూ) చట్టం కింద దీనికి కఠినమైన శిక్షలు ఉంటాయి. ఈ నేరం నుంచి మిమ్మల్ని రక్షించడానికి ఏ న్యాయవాది లేదా న్యాయస్థానం సహాయపడలేదని నొక్కి చెప్పారు. కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇతరులకు పంపితే నేరం తీవ్రత మరింత పెరుగుతుంది.

3. పైరేటెడ్ సినిమాలు:

థియేటర్‌లలో విడుదల కాకముందే కొత్త సినిమాలను(హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్) డౌన్‌లోడ్ చేయడం లేదా వాటి గురించి వెతకడం కూడా చట్టవిరుద్ధం. ఇలాంటి పైరేటెడ్ కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసిన వెంటనే మీరు శిక్షార్హులు అవుతారు. సైబర్ క్రైమ్ అధికారులు మీ సెర్చ్ కార్యకలాపాలను ట్రాక్ చేసి, మీ ఇంటి వద్దకు వచ్చి అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

4. హ్యాకింగ్ పద్ధతులు:

ఇతరుల ఫోన్‌లను(కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, బాస్) ఎలా హ్యాక్ చేయాలి, వారి డేటాను ఎలా సేకరించాలి, పాస్‌వర్డ్‌లను ఎలా రికవరీ చేయాలి(బ్యాంకింగ్, ఫోన్ పాస్‌వర్డ్‌లు), హ్యాక్ చేసిన ఫోన్‌ల నుంచి అభ్యంతరకరమైన కంటెంట్‌ను ఎలా పంపాలి వంటి విషయాలను సెర్చ్ చేయడం సైబర్ నేరంగా పరిగణిస్తారు. మీ శత్రువుల ఫోన్‌లను హ్యాక్ చేయడానికి పద్ధతులు వెతికినా కూడా ఇది తీవ్రమైన నేరమే.

తల్లిదండ్రులకు సూచన:

తమ పిల్లలు ఫోన్‌లలో ఏమి చూస్తున్నారో పర్యవేక్షించడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తుచేశారు. పిల్లలు మైనర్లు అయినప్పటికీ, వారు చేసే ఇలాంటి సెర్చ్ కార్యకలాపాలకు చట్టపరమైన పరిణామాలు తప్పవని, వారిని శిక్షల నుంచి తప్పించుకునే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని యాప్‌లను ఉపయోగించి పిల్లల ఫోన్ కార్యకలాపాలను నియంత్రించవచ్చని, ఇది చాలా ముఖ్యమని తెలిపారు. మీరు మీ ఫోన్‌లో, ల్యాప్‌టాప్‌లో లేదా ట్యాబ్‌లో ఇలాంటి విషయాలను సెర్చ్ చేస్తే, మీ మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్ ఆధారంగా ఎన్ఐఏ సాంకేతిక పరిజ్ఞానంతో తక్షణమే మీ ఇంటి వద్దకు చేరుకుంటారు. దేశానికి ఉపద్రవం కలిగించే పనులు చేస్తున్నారని భావించినప్పుడు, ఇంటరాగేషన్ సమయంలో మిమ్మల్ని రక్షించడానికి ఏ కోర్టులు కూడా సహాయపడలేవని ఆయన హెచ్చరించారు.

# బంగారం, డాలర్ కాదు బాస్.. ఇప్పుడు దీనిదే హవా.. ఎంత పెరిగిందో తెలిస్తే నోరెళ్లబెడతారు..



యుద్ధం ఇరాన్‌లో మొదలైతే.. లాభాలు బిట్‌కాయిన్‌లో కనిపిస్తున్నాయి! అవును.. యుద్ధం వల్ల బంగారం, డాలర్ కంటే బిట్‌కాయిన్ ఎక్కువ రాబడిని ఇస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకప్పుడు రిస్క్ అనుకున్న క్రిప్టోకరెన్సీ.. ఇప్పుడు ఆపదలో ఆదుకునే సేఫ్ హెవెన్‌గా మారుతోంది. బిట్‌కాయిన్ రికార్డ్ స్థాయిలో దూసుకుపోవడానికి గల అసలు కారణాలేంటి? అనేది తెలుసుకుందాం.. ఇరాన్ యుద్ధం ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేస్తోంది. చమురు సరఫరాకు అంతరాయం కలగడంతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. అయితే ఈ అనిశ్చితి కాలంలో ఇన్వెస్టర్లు ఎప్పుడూ నమ్మే బంగారం, అమెరికన్ డాలర్ల కంటే బిట్‌కాయిన్ అనూహ్యంగా దూసుకుపోతుండటం ఇప్పుడు ఆర్థిక నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిబ్రవరి 28న ఇరాన్ వివాదం మొదలైనప్పటి నుండి బిట్‌కాయిన్ విలువ సుమారు 10 శాతం పెరిగి 72,000 వేల మార్కును దాటింది. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరుగుతున్నా, స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి ఉన్నా.. క్రిప్టో మార్కెట్ మాత్రం బలంగా నిలబడింది. గతంలో ఎన్నడూ బిట్‌కాయిన్‌ను ఒక సురక్షిత ఆస్తిగా పరిగణించనప్పటికీ ప్రస్తుత పరిస్థితులు ఆ అంచనాలను మార్చేస్తున్నాయి.

**బంగారం, డాలర్ల కంటే బిట్‌కాయిన్ ఎందుకు మేలు?**

సాధారణంగా సంక్షోభం వస్తే ఇన్వెస్టర్లు బంగారం వైపు చూస్తారు. కానీ ఈసారి బిట్‌కాయిన్ వైపు మొగ్గు చూపడానికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. దీనిపై స్టేబుల్ వ్యవస్థాపకులు అనుజ్ చౌదరి ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. "యుద్ధం సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థలు స్తంభించవచ్చు, ప్రభుత్వాలు ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు. కానీ బిట్‌కాయిన్ అలా కాదు. ఇది సరిహద్దులు లేనిది, తక్షణమే బదిలీ చేయగల సౌలభ్యం దీని అతిపెద్ద బలం" అని అన్నారు. బంగారం లేదా నగదును భౌతికంగా భద్రపరచడం కంటే డిజిటల్ రూపంలో ఉన్న బిట్‌కాయిన్‌ను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. ఇది రాజకీయ వాతావరణంతో సంబంధం లేకుండా యజమానికి అందుబాటులో ఉంటుంది.

**బంగారం ధర ఎందుకు స్థిరంగా ఉంది?**

చారిత్రాత్మకంగా యుద్ధం సమయంలో పెరగాల్సిన బంగారం ధర ప్రస్తుతం 5,000 -- 5,200 డాలర్ల మధ్యే ఊగిసలాడుతోంది. దీనికి ప్రధాన కారణం అమెరికన్ డాలర్ బలపడటం. డాలర్ పెరిగినప్పుడు ఇతర కరెన్సీ వాడకందారులకు బంగారం ధర భారమవుతుంది. పైగా, చమురు ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం పెరిగి, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చన్న అంచనాలు కూడా బంగారంపై ప్రభావం చూపుతున్నాయి.

**పెరుగుతున్న పెట్టుబడులు**

ఇన్వెస్టోపీడియా నివేదిక ప్రకారం.. ఐషేర్స్ బిట్‌కాయిన్ ట్రస్ట్, ఫిడిలిటీ వైజ్ ఆరిజిన్ వంటి ఫండ్లలోకి 1.1 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదాల సమయంలోనూ క్రిప్టో వాల్యూమ్స్ పెరగడం గమనార్హం. మొత్తానికి మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఆర్థిక భద్రత అనే భావననే మార్చేస్తున్నాయి.

# కుప్పకూలిన బంగారం ధరలు.. గంటల్లోనే డౌన్.. ఇప్పుడు తులం ఎంత ఉందో చూడండి..











బంగారం ధరలు గంటల్లోనే మారాయి. గంటల వ్యవధిలోనే సీన్ రివర్స్ అయింది. మంగళవారం బంగారం ధరలు పెరగ్గా.. బుధవారం నాటికి డౌన్ అయ్యాయి. పెళ్లిళ్ల సీజన్ క్రమంలో ధరలు తగ్గడంతో కొనుగోలుదారులు ఊరట చెందుతున్నారు. ప్రస్తుతం ఈ తగ్గింపు తర్వాత గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

బంగారం ధరలు కుప్పకూలాయి. మంగళవారం గోల్డ్ రేట్లు

**1 / 5**

హైదరాబాద్‌లో ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,57,750 వద్ద కొనసాగుతోండగా.. మంగళవారం రూ.1,58,080 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే రూ.330 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,44,600 వద్ద ఉండగా.. నిన్న రూ.1,44,900 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే రూ.300 మేర తగ్గింది.

**2 / 5**

విజయవాడ, విశాఖపట్నంలో కూడా పై ధరలే కొనసాగుతున్నాయి. అటు చెన్నైలో బంగారం ధరలు మరింత తగ్గింది. నిన్న 24 క్యారెట్ల ధర రూ.1,59,820 వద్ద ట్రేడవుతుండగా.. ఇవాళ రూ.1,58,950గా కొనసాగుతోంది. ఇవాళ రూ.870 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,45,700గా ఉండగా.. నిన్న రూ.1,46,500గా ఉంది.

**3 / 5**

బెంగళూరులో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,57,750గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,44,600 వద్ద ట్రేడవుతోంది. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం రేటు రూ.1,58,240గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,45,060గా ఉంది.

**4 / 5**

ఇక ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2.65 లక్షలుగా ఉండగా.. మంగళవారం రూ.2.75 లక్షలుగా ఉంది. ఇవాళ ఒక్కసారిగా రూ.10 వేలు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ ధర రూ.2.75 లక్షలుగా ఉంది. నిన్న రూ.2.80 లక్షలుగా ఉంది. నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర తగ్గింది. ఇక చెన్నైలో కేజీ సిల్వర్ రూ.2.75 లక్షలుగా కొనసాగుతోంది.

# లోన్ కాదు.. ఉద్యోగం పొందాలన్నా సిబిల్ స్కోర్ ఉండాల్సిందే.. లేకపోతే కష్టమే బాసూ









ఈ రోజుల్లో ఆర్థిక కార్యకలాపాలకు సిబిల్ స్కోర్ అనేది ఎంత ముఖ్యమనేది తెలిసిందే. ఏదైనా ఆర్థిక సంస్థ నుంచి రుణం పొందాలంటే క్రెడిట్ స్కోర్ తప్పనిసరి. స్కోర్ తక్కువగా ఉంటే మీకు ఎట్టిపరిస్థితుల్లోనూ లోన్ అందదు. అయితే ఉద్యోగం కావాలన్నా సిబిల్ ఉండాల్సిందే.

మనం ఏదైనా బ్యాంక్ లేదా ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థల నుంచి లోన్ పొందాలంటే సిబిల్ స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేది తప్పనిసరి. మినిమం 750 పాయింట్లకు మించి క్రెడిట్ స్కోర్ అనేది ఉండాలి. అంతకంటే తక్కువ ఉంటే ఏ బ్యాంక్ లోన్ మంజూరు చేయదు. అయితే రుణం పొందటానికే కాదు.. ఉద్యోగం పొందాలన్నా సిబిల్ స్కోర్ ఉండాల్సిందే. అవును.. ఇది అక్షరాలా నిజం.

**1 / 5**

బ్యాంకింగ్ రంగంలో పనిచేయాలనుకునేవారికి సిబిల్ స్కోర్ మెరుగ్గ ఉండాల్సిందే. లేకపోతే మీకు బ్యాంకుల్లో ఉద్యోగం దొరకడం కష్టం. ప్రస్తుతం బ్యాంక్ ఉద్యోగాల్లో సిబిల్ స్కోర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఉద్యోగంలోకి తీసుకునేటప్పుడు సిబిల్ స్కోర్ అనేది చెక్ చేస్తున్నారు. దీంతో మీరు బ్యాంకుల్లో ఉద్యోగం సాంపాదించాలంటే విద్యార్హతలు, అనుభవమే కాదు.. సిబిల్ స్కోర్ ఉండాల్సిందే.

**2 / 5**



బ్యాంకు ఉద్యోగం చేసేవారు తరచూ లక్షల విలువ చేసే లావాదేవీలు చేయాల్సి ఉంటుంది. ఇక కస్టమర్ల రహస్య సమాచారం తెలుసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఉద్యోగి అప్పుల్లో ఉంటే పనిపట్ల అంతికభావం ఉండదు. అంతేకాకుండా అప్పుల ఒత్తిడితో అక్రమాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సంస్థలు ఉద్యోగంలోకి తీసుకోవాలంటే సిబిల్ స్కోర్ పరిశీలిస్తున్నాయి.

**3 / 5**

డీఫాల్ట్ లోన్లు ఉండటం, క్రెడిట్ కార్డ్ బకాయిలు ఎక్కువగా ఉండటం, రైట్ ఆఫ్ లోన్లు ఎక్కువగా ఉంటే ఉద్యోగం పొందటం కష్టమే. కొత్తగా ఉద్యోగం పొందే సమయంలోనే కాకుండా




ఉద్యోగాల్లో ప్రమోషన్ పొందాలన్నా సిబిల్ స్కోర్ చెక్ చేస్తున్నాయి. దీంతో మీరు బ్యాంక్ ఉద్యోగంలో చేరాలనుకుంటే సిబిల్ స్కోర్‌పై ఫోకస్ పెట్టండి.

**4 / 5**

క్రెడిట్ కార్డు బిల్లులు ఉంటే వాటిని చెల్లించండి. పాత లోన్లు ఉంటే వాటిని క్లియర్ చేసుకోండి. క్రెడిట్ రిపోర్టుల్లో తప్పులు ఉంటే సరిచేసుకోండి. ఈఎంఐలు ఉంటే వాటిని చెల్లించండి. ఈ జాగ్రత్తలు అన్నీ పాటించడం వల్ల మీరు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు పొందుతారు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ రిలీఫ్.. కేంద్రం నుంచి త్వరలో కీలక అప్డేట్.. నెలవారీ సొమ్ము పెంపు..!






పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి ఊరటనిచ్చే వార్త బయటకు వచ్చింది. కనీస పెన్షన్ పరిమితి పెంపుకు అడుగులు పడుతున్నాయి. ఉద్యోగులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న విషయంపై సానుకూల నిర్ణయం వెలువడింది. ఈపీఎఫ్‌వో కనీస పెన్షన్ పరిమితి పెంచాలని గత కొంతకాలంగా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు ఊరట లభించింది. ప్రస్తుతం పీఎఫ్ ఖాతాదారులు కనీస పెన్షన్ రూ.వెయ్యి పొందుతుండగా.. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు ఎప్పటినుంచో దీనిపై ఆందోళనలు చేయడతో పాటు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇక ఇటీవల సుప్రీంకోర్టులో కూడా దీనిపై విచారణ జరిగింది. ఈ డిమాండ్ల వేళ కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ పరిమితిని పెంచుతుందనే వార్తలు వస్తుండగా.. కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ఆ వార్తలను ఖండించింది. అయితే ఈ క్రమంలో పెన్షన్ పరిమితిపై ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట చెందే వార్త బయటకు వచ్చింది. అదేంటి అనేది చూద్దాం.

**పార్లమెంటరీ ప్యానెల్ సూచన**

ఈపీఎఫ్‌వో చందాదారులకు కనీస పెన్షన్ లిమిట్ పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ ప్యానెల్ సూచించింది. ఈపీఎస్-1995 కింద పెన్షన్ పరిమితిని పెంచాలని పార్లమెంటరీ ప్యానెల్ సూచనలు చేసింది. లేబర్, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 5వ రిపోర్ట్ సమర్పించింది. ఈ నివేదికలో ఈపీఎఫ్‌వో సబ్‌స్క్రైబర్లకు కనీస పెన్షన్ పరిమితిని పెంచాలని, ఎప్పటినుంచో ఉన్న డిమాండ్‌ను నెరవేర్చాలని సూచించింది. పెన్షన్ సరిపోవడం లేదని, వాటిని రూ.7,500 పెంచాలని ఇటీవల ఢిల్లీలో ఉద్యోగ, పెన్షన్ సంఘాలు నిరసనలు కూడా చేపట్టాయి. మూడు రోజుల పాటు ఆందోళనలు కొనసాగించారు. ఈ క్రమంలో పార్లమెంటరీ స్థాయి సంఘం స్పందించి కేంద్రానికి సూచనలు సమర్పించింది. ఉద్యోగులు వినతి పత్రాలు, విజ్ఞాపనలు పలుమార్లు ఇచ్చినట్లు గుర్తు చేసింది. ప్రస్తుతం ఖర్చులు పెరగడం, జీవన వ్యయాలు పెరుగుతున్న క్రమంలో పెంచాలని కోరింది.

**లేబర్ కోడ్స్‌పై సానుకూల స్పందన**

ఇక కేంద్రం గత నవంబర్‌లో కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను పార్లమెంటరీ ప్యానెల్ ఆహ్వానించింది. కొత్త లేబర్ కోడ్స్ అమలుపై శాశ్వత కో ఆర్డినేషన్, ఇంటరాక్షన్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించింది. ఇక వర్క్ ప్లేస్‌లో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు రెగ్యూలర్ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్ట్ ఉద్యోగులకు పరిహారం అందించాలని స్పష్టం చేసింది. ఇక సామాజిక భద్రత ప్రయోజనాలను మెరుగుపర్చేందుకు ప్రస్తుతం ఉన్న వేతన పరిమితిని వెంటనే సవరించాలని సూచించింది. కాగా ప్రస్తుతం పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి రిటైర్మెంట్ తర్వాత నెలకు కనీసం రూ.వెయ్యి పెన్షన్ పొందే అవకాశముంది. గత దశాబ్దం పైనుంచి ఇందులో ఎలాంటి మార్పులు లేవు. ప్రస్తుతం ఖర్చులు పెరుగుతుండటంతో పెన్షన్ సొమ్ము సరిపోవడం లేదు. దీంతో పెన్షన్ పరిమితి పెంచడం వల్ల 7 కోట్ల మంది పీఎఫ్ ఖాతాదారులకు లబ్ది చేకూరుతుంది. మరి కేంద్రం నుంచి ఎలాటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

# అన్ని హోటళ్లకూ ప్రతీ సోమవారం సెలవు.. రాత్రి 10 వరకే అన్ని బంద్..!




హోటళ్లలో ఎమర్జెన్సీ టైమ్స్. దాదాపు కోవిడ్ నాటి గడ్డ పరిస్థితి. వంటగ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో కట్టెల పొయ్యి, బొగ్గుల కుంపట్లను వెలిగించుకోవాల్సిన అగత్యం. ముఖ్యమంత్రి గంటగంటకూ రివ్యూ చేస్తున్నా, మంత్రులతో, సివిల్ సప్లయ్స్ అధికారులతో, గ్యాస్ కంపెనీ డీలర్లతో టచ్‌లో ఉన్నా, ఏపీలో గ్యాస్ సిలిండర్ల సంక్షోభం కొలిక్కి రాలేదు. అందుకే, ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకున్నాయి హోటల్ యాజమాన్యాలు. ఏమిటా డీల్...? దాంతో కన్జ్యూమర్లపై పడే ఎఫెక్ట్ ఏంటి? మిడిలీస్ట్ యుద్ధం మన వంటింట్లో మంట బెట్టేసింది. దేశంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత నషాళానికంటేసింది. బ్లాక్‌మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్ ఒక్కోటి నాలుగైదు వేలదాకా పలకడంతో రాష్ట్రవ్యాప్తంగా హోటల్స్ అన్నీ మూతబడే ప్రమాదంలో పడ్డాయి. ఏపీలో ఐతే బచావ్ బచావ్ అంటూ గవర్నమెంట్ కాళ్ల మీద పడ్డాయి హోటల్ మేనేజ్‌మెంట్లు. ఏపీ స్టార్‌హోటల్స్, విజయవాడ హోటల్స్ సంఘాల జేఏసీ నాయకులు సివిల్ సప్లైస్ డైరెక్టర్ నూపుర్ అజయ్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కమర్షియల్ సిలిండర్ల కొరతపై దాదాపు 20 నిమిషాల పాటు చర్చించారు. 3 కీలక పాయింట్లపై ఓ నిర్ణయానికొచ్చారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే హోటల్స్ రన్ చేయాలి.. అన్ని హోటళ్లూ సోమవారం సెలవు ప్రకటించాలి.. స్టార్ హోటల్స్‌లో ఐటమ్స్ 45 నుంచి 15కి తగ్గించాలి..! ఇవీ కండిషన్లు.



నేడో రేపో జీవో రిలీజౌతుంది. సోమవారం సెలవు విషయంలో మాత్రం సడలింపు జరగొచ్చట. ఎందుకంటే, రాష్ట్రం మొత్తమ్మీద సోమవారం హోటళ్లు మూసేస్తే కస్టమర్లు ఇబ్బంది పడే ప్రమాదముంది. అదేవిధంగా, హోటళ్లలో ఇకపై ఫుడ్ మెనూ కూడా పూర్తిగా మారిపోతోందా కేంద్ర ప్రభుత్వం చెప్పిన గైడ్‌లైన్స్ ప్రకారం 80 శాతం డొమెస్టిక్ యూజర్స్‌కి మిగతా 20 శాతం మాత్రమే కమర్షియల్ యూజ్‌కి ఇవ్వాలి. కనీసం 50 శాతం ఎల్పీజీ ఐనా కేటాయించాలని వేడుకుంది హోటళ్ల జేఏసీ. కానీ, డిమాండ్‌కి తగ్గ సరఫరా లేక కొరత ఏర్పడింది గనుక.. హోటల్ యాజమాన్యాలు మంకుపట్టు పట్టడం లేదు. కాకపోతే, ఆ 20 శాతం కోటా కూడా పెద్ద హోటళ్లకే వెళుతోందన్నది చిన్న హోటళ్ల గగ్గోలు. అటు, ఎల్పీజీకి ప్రత్యామ్నాయాలు కూడా రెడీ ఔతున్నాయ్. కట్టెలపొయ్యి, బయోగ్యాస్, ఎలక్ట్రికల్ స్టవ్.. కిచెన్ కాన్సెప్ట్‌లే మారిపోతున్నాయి. గ్యాస్ వినియోగం తగ్గించే తండూరీ ఐటమ్స్‌నీ, బొగ్గుల పొయ్యితో చేసే వంటల్ని ఎంకరేజ్ చేస్తోంది ప్రభుత్వం. బిరియానీ లాంటి సౌతిండియన్ ఐటమ్స్‌ని కట్టెల పొయ్యి మీదే వండుకోవాలని ఆదేశాలూ వచ్చేశాయ్. విధి లేక, స్విగ్గి జొమాటోలను కూడా కంట్రోల్ చేసి, వీలైనంతవరకు ఆర్డర్లు తగ్గించుకుంటున్నారు హోటల్ మేనేజ్‌మెంట్లు.

